
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



కర్నూలు
జిల్లా వార్తలు
5
బుధవారం 20 ఆగస్టు 2025

జోరు వాన



కర్నూలు శివారున రైల్వే వంతెన దాటి పరుగులు పెడుతున్న తుంగభద్ర

అల్పపీడన ప్రభావం వల్ల జిల్లాలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. మూడు నాలుగు రోజులుగా జోరు వానలతో ప్రజలు, రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నగర వీధులు జలమయం అవుతున్నాయి. కర్నూలుతో సహా వివిధ ప్రాంతాల్లో లోతట్టు ప్రాంతాల ప్రజలకు అధిక వర్షాలతో కష్టాలు తప్పడం లేదు. కర్ణాటకలో కురిసిన వర్షాలకు తుంగభద్ర ఉప్పొంగింది. నగరం అనుకొని ప్రవహిస్తున్న తుంగభద్రమ్మ జల అందాలతో నగరజీవులను కనువిందు చేస్తుంది. మంత్రాలయం రాఘవేంద్రస్వామి దర్శనార్థం వచ్చే భక్తులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరిస్తున్నారు. సుంకేసుల జలాశయం నుంచి శ్రీశైలానికి 1,26,412 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం జలాశయం నుంచి స్పిల్‌వే, విద్యుత్ ఉత్పత్తి ద్వారా 3,70,158 క్యూసెక్కులు దిగువన నాగర్జున సాగర్‌కు విడుదల చేస్తున్నారు. కోసిగి మండలం సాతనూరు సమీపంలో ఉన్న ఆర్డీఎస్ ఆనకట్టపై వరద పోటెత్తింది. కడదొడ్డి గ్రామంలో వరి పొలాలు వరద నీటిలో మునిగిపోయాయి.

కర్నూలు, ఆగస్టు 19 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. కర్నూలు నగరంలో వీధులు జలమయం అవుతున్నాయి. జిల్లా కేంద్రం కర్నూలు సహా వివిధ ప్రాంతాల్లో లోతట్టు ప్రాంతాల ప్రజలకు అధిక వర్షాలతో కష్టాలు తప్పడం లేదు. కర్ణాటకలో కురిసిన వర్షాలకు తుంగభద్ర ఉప్పొంగింది. నగరం అనుకొని ప్రవహిస్తున్న తుంగభద్రమ్మ జల అందాలతో నగరజీవులను కనువిందు చేస్తుంది. అల్పపీడనం వేళ అప్రమత్తంగా ఉండాలంటూ కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులు, జిల్లావాసులను అప్రమత్తం చేస్తున్నారు. తుంగభద్ర నదీతీర గ్రామాలు, మంత్రాలయం రాఘవేంద్రస్వామి దర్శనార్థం వచ్చే భక్తులు అప్రమత్తంగా ఉండాలని, వరద ప్రవాహం దృష్ట్యా నదిలోకి వెళ్లరాదని కలెక్టర్ పి.రంజిత్‌బాషా పేర్కొన్నారు. ఆర్డీఎస్ ఆనకట్టపై వరద ఉప్పొంగింది. సుంకేసుల జలాశయం నుంచి శ్రీశైలంకు 1,26,412 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం జలాశయం నుంచి స్పిల్‌వే, విద్యుత్ ఉత్పత్తి ద్వారా 3,70,158 క్యూసెక్కులు దిగువన నాగర్జున సాగర్‌కు విడుదల చేస్తున్నారు.



తుంగభద్ర నదిపై ఉన్న ఆర్డీఎస్ ఆనకట్టపై ఉధృతంగా ప్రవహిస్తున్న వరద

- టీబీ డ్యాం నుంచి 1.16లక్షల క్యూసెక్కుల నీరు విడుదల
- గంగమ్మ గుడిని తాకిన వరద
- అప్రమత్తంగా ఉండాలని భక్తులకు హెచ్చరికలు
- పోలీసుల పటిష్ట బందోబస్తు
- కడిదొడ్డిలో నీటమునిగిన 80 ఎకరాల వరి పైర్లు
- నగర శివారున తుంగభద్రమ్మ జల అందాలు
- శ్రీశైలంలో నీటిమట్టం 887.70 అడుగులు, నీటినిల్వలు 197.46 టీఎంసీలు

నిండుకుండలా చెరువులు..

జోరు వానలతో పల్లెజనం తడసి ముద్దవుతున్నారు. పంట చేలు పసరెక్కాయి. చెరువులు నిండుకుండలా కళకళలాడుతున్నాయి. వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. తుంగభద్రమ్మ ఉగ్రరూపం దాల్చింది. కర్నూలు నగర అంచుల్లో ప్రవహిస్తూ జల అందాలతో కనువిందు చేస్తుంది. కర్ణాటక రాష్ట్రంలో కురుస్తున్న వర్షాలకు తుంగభద్ర జలాశయానికి 89,411 క్యూసెక్కులు వరద వచ్చి చేరుతుంది. డ్యాం గరిష్ఠ నీటి మట్టం 1633 అడుగులు, పూర్తి సామర్థ్యం 105.788 టీఎంసీలు కాగా, గతేడాది 19వ గేటు కొట్టుకుపోవడం, ఉన్నగేట్లు కూడా పటుత్వం కోల్పోవడంతో నిపుణుల సూచన మేరకు 80 టీఎంసీలే నిల్వ చేస్తున్నారు. ఎగువ నుంచి వరద ఉధృతి దృష్ట్యా 1624.42 అడుగుల లెవల్‌లో 74.61 టీఎంసీలు నిల్వ చేసి, దిగువ నదికి 1,11,373 క్యూసెక్కులు వదులుతున్నారు. వివిధ కాలువలకు 5,684 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. జిల్లాలో కురుస్తున్న వర్షాలకు వేదవతి, స్థానిక వంకలు వాగులు పొంగిపొర్లడంతో సుంకేసుల బ్యారేజీకి 1.30 లక్షల క్యూసెక్కుల వరద వచ్చి చేరుతుంది. జలాశయం గరిష్ఠ నీటి నిల్వ సామర్థ్యం 1.20 టీఎంసీలే. వరద ఉధృతి దృష్ట్యా 0.634 టీఎంసీలు నిల్వ చేసి 16 గేట్లెత్తి 1,26,412 క్యూసెక్కులు దిగువన శ్రీశైలంకు, 2,021 క్యూసెక్కులు కేసీ కాలువకు విడుదల చేస్తున్నారు. సుంకేసులకు వరద తీవ్రత పెరిగే అవకాశం ఉందని ఇంజనీర్లు అంచనా వేస్తున్నారు. జలవనరుల శాఖ ఎస్‌ఈ బాలచంద్రారెడ్డి, కేసీ కెనాల్ డీఈఈ ప్రసాద్‌రావు ఎప్పటికప్పుడు వరదను అంచనా వేస్తున్నారు. కోసిగి మండలం సాతనూరు సమీపంలో ఉన్న ఆర్డీఎస్ ఆనకట్టపై వరద పోటెత్తింది. కడదొడ్డి గ్రామంలో వరి పొలాలు వరద నీటిలో మునిగిపోయాయి.

మిగతా 6వ పేజీలో



మంత్రాలయం వద్ద గంగమ్మ గుడిని తాకిన వరద నీరు



కర్నూలు నగరం అనుకొని ప్రవహిస్తున్న తుంగభద్ర



సుంకేసుల జలాశయం నుంచి వరద పరవళ్లు

నదీతీరాన్ని పరిశీలించిన పీఠాధిపతి

మంత్రాలయం, ఆగస్టు 19 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రా, కర్ణాటక రాష్ట్రాల మధ్య ప్రవహిస్తున్న తుంగభద్ర నది ఉగ్రరూపం దాల్చింది. హొస్పేట్‌లోని టీబీ డ్యాం నుంచి నీటిని దిగువనున్న తుంగభద్ర నదికి విడుదల చేశారు. మంత్రాలయం రాఘవేంద్ర స్వామి మఠం వద్ద మంగళవారం సాయంత్రం 311.300 మీటర్ల నీటిమట్టంతో 1.13,350 క్యూసెక్కుల నీరు ప్రవహిస్తోంది. ఇప్పటికే తుంగభద్ర నది రెండువైపులా సరిహద్దులను తాకుతూ పరవళ్లు తొక్కుతోంది. నది ఒడ్డున ఉన్న గంగమ్మ గుడిని వరద చుట్టుముట్టింది. మఠం పీఠాధిపతి సుబుధేంద్ర తీర్థులు, తహసీల్దార్ రమాదేవి, జయరామిరెడ్డి, సీఐ రామాంజులు, ఎస్ఐ శివాంజల్ వేర్వేరు సమయాల్లో నదీతీరాన్ని పరిశీలించారు. దర్శనార్థం వచ్చి నదిలో పుణ్యస్నానాలు ఆచరించే భక్తులకు శ్రీమఠం అధికారులు అప్రమత్తంగా ఉండాలని మైకుల ద్వారా హెచ్చరికలు జారీ చేశారు. నది ఒడ్డున పోలీసులు, శ్రీమఠం సెక్యూరిటీ, పుట్టీలు, గజ ఈతగాళ్లతో పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేశారు. ప్రమాదస్థాయిలో వరద విడుదల కావడంతో నదీతీర గ్రామాల ప్రజలను ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి, టీడీపీ మంత్రాలయం నియోజకవర్గ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి, సీడబ్ల్యూసీ ఇంజనీరు మధుకళ్యాణ్, సీఐ, ఎస్ఐలు అప్రమత్తం చేశారు. పశువుల కాపరులు, చేపలు పట్టేవారు, రైతులు నదిలోకి వెళ్లొద్దని హెచ్చరించారు.



మంత్రాలయం వద్ద తుంగభద్ర నదీతీరాన్ని పరిశీలిస్తున్న పీఠాధిపతి, సీఐ, ఎస్ఐ

మత్తు పదార్థాల వినియోగాన్ని అరికట్టాలి

- కలెక్టర్ రంజిత్ బాషా
- సమన్వయంతో అన్నిశాఖల అధికారులు కృషి చేయాలి
- ఎస్పీ విక్రాంత్ పాటిల్



మాట్లాడుతున్న కలెక్టర్ రంజిత్‌బాషా

కర్నూలు కలెక్టరేట్, ఆగస్టు 19 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో మత్తుపదార్థాల రవాణా వినియోగాన్ని పూర్తిగా అరికట్టాలని కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో నార్కోటిక్స్ కోఆర్డినేషన్ (ఎన్‌సీవోఆర్డీ) సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యూనివర్శిటీలు, కాలేజీల్లో మత్తుపదార్థాల వినియోగంపై వర్క్‌షాపులు, ర్యాలీలు, అవగాహన కార్యక్రమాలను పూర్తి స్థాయిలో నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. కర్నూలు మెడికల్ కాలేజీలో కూడా విద్యార్థులకు అవగాహన కల్పించి మత్తు పదార్థాల వినియోగం జరగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ మత్తుపదార్థాల వినియోగం, సాగును పూర్తిగా నియంత్రించే విధంగా అన్నిశాఖల అధికారులు కృషిచేయాలన్నారు. కేసీ కెనాల్, బస్టాండు, రైల్వేస్టేషన్లలో రాత్రి సమయాల్లో పార్కులు, ఖాళీ ప్రదేశాలు, ఫ్లైఓవర్ లాంటి వాటిలో నిషా ఉంచడం జరుగుతోందన్నారు. రైల్వే, లోకల్ పోలీసు, ఈగల్ టీమ్స్, ఎక్సైజ్ సిబ్బంది టాస్క్‌ఫోర్స్‌గా ఏర్పడి తనిఖీలు చేయాలని సూచించారు. జడ్పీ సీఈవో నాసరరెడ్డి, మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్ పాల్గొన్నారు.

అక్రమాలకు పాల్పడితే క్రిమినల్ కేసులు

- కలెక్టర్ రంజిత్ బాషా

కర్నూలు అగ్రికల్చర్, ఆగస్టు 19 (ఆంధ్రజ్యోతి): యూరియా పంపిణీలో అక్రమాలకు పాల్పడితే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కలెక్టర్ రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో యూరియా ఎన్‌ఫోర్స్ మెంటు కమిటీ సమావేశాన్ని నిర్వహించి యూరియా పంపిణీపై కలెక్టర్ సమీక్షించారు. ప్రైవేటు షాపుల్లో అధిక ధరలకు అమ్మినా, లీకేజీలు రైతులకు అందించినా కేసులు నమోదు చేయాలని కలెక్టర్ విజిలెన్స్ అధికారులను ఆదేశించారు. సరిహద్దు చెక్ పోస్టుల్లో విజిలెన్స్, పోలీసు, రవాణా శాఖా అధికారులతో టీములను ఏర్పాటుచేసి తనిఖీలు చేయాలన్నారు. సమావేశంలో జేసీ డా.బి.నవ్య, అడిషినల్ ఎస్పీ హుశేన్‌పీరా, వ్యవసాయ శాఖ జేడీ వరలక్ష్మి, మార్క్‌ఫెడ్ మేనేజర్ రాజు, డీఎస్‌వో రాజా రఘువీర్, డీటీసీ శాంతికుమారి, మత్స్యశాఖ డీడీ రంగనాథ్‌బాబు, సివిల్ సప్లయ్ బీఎం వెంకట్రాముడు, రీజినల్ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంటు అధికారులు పాల్గొన్నారు.

13 మంది సీఐలు బదిలీ

కర్నూలు క్రైం, ఆగస్టు 19 (ఆంధ్రజ్యోతి): కర్నూలు రేంజ్ పరిధిలో 13 మంది సీఐలను బదిలీ చేస్తూ కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.

సీఐ పేరు	ప్రస్తుత స్థానం	బదిలీ స్థానం
జి.సుబ్బారావు	వీఆర్, కడప	కడప, టూటౌన్
ఎన్.క్రిష్ణయ్య	వీఆర్, కడప	బద్వేల్ రూరల్
ఎం.నాగభూషణం	బద్వేల్ రూరల్	సీకే దిన్నె
శివశంకర్ నాయక్	సీకే దిన్నె	ఎస్‌బీ-2, కడప
డి.భాస్కర్ రెడ్డి	ఎస్‌బీ-2, కడప	ఎస్‌బీ-1, కడప
పురుషోత్తంరాజు	ఎస్‌బీ-1, కడప	ఎస్సీ, ఎస్టీ సెల్, కడప
వి.వేణుగోపాల్	ఎస్సీ, ఎస్టీ సెల్ కడప	ప్రొద్దుటూరు త్రీటౌన్
ఏ.గోవిందరెడ్డి	ప్రొద్దుటూరు త్రీటౌన్	వీఆర్, కడప
జీవన్ గంగనాథ్	వీఆర్, నంద్యాల	డీసీఆర్‌బీ, నంద్యాల
పూల రామకృష్ణ	డీసీఆర్‌బీ, నంద్యాల	సీసీఎస్-1, కర్నూలు
ఎం.నాగశేఖర్	సీసీఎస్-1, కర్నూలు	ఇంటెలిజెన్స్ (డిప్యుటేషన్)
రామయ్య నాయుడు	డీటీసీ, కర్నూలు	మహిళా పీఎస్-2, కర్నూలు
టి.అబ్దుల్ గౌస్	మహిళా పీఎస్-2	డీటీసీ, కర్నూలు

కేఎంసీలో ఐదుగురికి ప్రొఫెసర్లుగా పదోన్నతులు

కర్నూలు హాస్పిటల్, ఆగస్టు 19 (ఆంధ్రజ్యోతి): కర్నూలు మెడికల్ కాలేజీ(కేఎంసీ)లో పనిచేస్తున్న ఐదుగురు అసోసియేట్ ప్రొఫెసర్లు.. ప్రొఫెసర్లుగా పదోన్నతులు పొందారు. మంగళవారం డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ అసోసియేట్ ప్రొఫెసర్లకు జూమ్ కౌన్సెలింగ్ నిర్వహించారు. కర్నూలు మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ చాంబర్‌లో జరిగిన కౌన్సెలింగ్‌కు పది మంది వైద్యులు హాజరు కాగా ఐదుగురికి పదోన్నతులు లభించాయి. ప్రొఫెసర్లుగా పదోన్నతులు పొందిన వారిలో ఫోరెన్సిక్ మెడిసిన్ ప్రొఫెసర్ డాక్టర్ వైకేసీ రంగయ్య (శ్రీకాకుళం), డాక్టర్ ఇలియాస్‌బాషా(ఆర్థోపెడిక్ నంద్యాల), డాక్టర్ విజయ మోహన్‌రెడ్డి (ఆర్థోపెడిక్, కడప), డాక్టర్ రవీంద్రనాథ్ రెడ్డి (పీడీయాట్రిక్, నంద్యాల), డాక్టర్ హరినాథ్ (రేడియాలజి, నంద్యాల) ఉన్నారు. కొత్తగా ప్రొఫెసర్లుగా పదోన్నతులు పొందిన వైద్యులకు కర్నూలు మెడికల్ కాలేజీ ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ సాయిసుధీర్ అభినందనలు తెలిపారు.

ఆత్మకూరులో నన్నారీ తయారీ కేంద్రం

- శ్రీశైలంలో రూ.కోటితో గిరిజన ఉత్పత్తుల కేంద్రం
- జీవనప్రమాణాల పెంపునకు కృషి
- స్త్రీశిశు , గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి



మాట్లాడుతున్న రాష్ట్ర స్త్రీశిశు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి

ఆత్మకూరు, ఆగస్టు 19(ఆంధ్రజ్యోతి): గిరిజనులు అత్యధికంగా నివసించే ఆత్మకూరు ప్రాంతంలో నన్నారీ తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు రాష్ట్ర స్త్రీశిశు , గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి వెల్లడించారు. మంగళవారం శ్రీశైల దేవస్థానం పరిధిలోని సమావేశ భవనంలో స్త్రీశిశు సంక్షేమం, గిరిజన శాఖలకు సంబంధించి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సీఎం చంద్రబాబు గిరిజన సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు చెప్పారు. గిరిజనుల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు రాష్ట్రంలోని 7 ఐటీడీఏల్లో రూ.కోటి చొప్పున గిరిజన ఉత్పత్తుల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగానే శ్రీశైలంలో కూడా రూ.కోటి నిధులతో గిరిజన ఉత్పత్తుల కొనుగోలు కేంద్రానికి శంకుస్థాపన చేయనున్నట్లు వివరించారు. ఇక్కడ అన్ని గిరిజన ఉత్పత్తులు విక్రయించుకునే వెసులుబాటు కల్పిస్తున్నట్లు చెప్పారు.

మిగతా 6వ పేజీలో

సైబర్ నేరగాళ్ల వలలో యువకులు

- యువకుల ఖాతాలకు రూ.17 లక్షల మైనస్‌లో ఉన్నట్లు మెసేజ్‌లు
- బ్యాంకు ఖాతాలు స్తంభింపజేసిన గుజరాత్‌లోని రాజ్‌కోట్ ఎస్‌బీఐ అధికారులు



లక్షల రూపాయలు మైనస్‌లో ఉన్నట్టు చూపుతున్న యువకులు

హొళగుంద, ఆగస్టు 19 (ఆంధ్రజ్యోతి): మండలానికి చెందిన దాదాపు 14 అకౌంట్ల బ్యాలెన్స్ మైనస్ రూ.17,48,553లుగా చూపడంతో ఖాతాదారులు లబోదిబోమంటున్నారు. బాధితుల కథనం మేరకు.. హొళగుందకు చెందిన ఈడిగ మంజునాథ, లింగయ్య, దేవరాజ్, అశోక్ తెలిపిన మేరకు.. వారం క్రితం తమకు మెసేజ్ వచ్చిందని, దీంతో తాము ఖాతాలో నగదు జమచేయగానే కట్ అయిపోతున్నట్లు వాపోయారు. దీంతో ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక స్టేట్ బ్యాంకు మేనేజర్ తాము సంప్రదించగా, తనకేమీ తెలియదని చెబుతున్నారని, గుజరాత్ రాష్ట్రం రాజ్‌కోట్‌లోని ఎస్‌బీఐ బ్యాంకులో ఇలా అవుతున్నందుకు అక్కడి అధికారులు బ్యాంకు ఖాతాలను హోల్డ్‌లో పెట్టారని తెలిపారన్నారు. చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునే తమకు ఫోన్‌పే, గూగుల్ పే పనిచేయక వ్యాపారాలు చేసుకోలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే రూ.లక్షలు మైనస్‌లో చూపిస్తుండటంతో మానసిక ఇబ్బందులకు గురవుతున్నట్లు వాపోతున్నారు. తమ సమస్యను ఎస్పీ దృష్టికి తీసుకువెళ్తామని వాపోయారు. ఈ విషయంపై హొళగుంద ఎస్‌బీఐ మేనేజర్ మహేష్ కుమార్‌ను సంప్రదించగా గుజరాత్‌లోని రాజ్‌కోట్ ఎస్‌బీఐ బ్యాంకు నుంచి ముంబైలోని ప్రధాన ఎస్‌బీఐ బ్యాంకు ద్వారా హొళగుందకు చెందిన కొందరి అకౌంట్లు ఫ్రీజ్ అయ్యాయని, ఇప్పటికే రాజ్‌కోట్‌లోని పోలీస్ స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదు అయినట్లు తెలిపారు.

మాన్యం భూములను కాపాడుకోవాలి
- ఆర్జేసీ చంద్రశేఖర్ ఆజాద్
6
29 నుంచి తెలుగు భాషా దినోత్సవాలు

మశకం.. మహా ప్రమాదం..!

6

స్వర్ణ రథంపై ఆది దంపతులు



రథోత్సవం ఎదుట కోలాటాల ప్రదర్శన



రథోత్సవంలో పాల్గొన్న ఆలయ ఈవో శ్రీనివాసరావు, అర్చకులు, అధికారులు

నంద్యాల కల్చరల్, ఆగస్టు 19 (ఆంధ్రజ్యోతి): మల్లికార్జునస్వామి జన్మనక్షత్రమైన ఆరుద్రను పురస్కరించుకుని శ్రీశైలంలో మంగళవారం స్వర్ణ రథోత్సవం వైభవంగా సాగింది. ఉదయం నుంచి అర్చకులు ప్రత్యేక పూజలు చేపట్టారు. మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, అన్నాభిషేకం, విశేషపూజలు స్వామి అమ్మవార్లకు నిర్వహించారు. ఆరుద్రోత్సవంలో భాగంగా స్వర్ణరథోత్సవంలో స్వామి అమ్మవార్లకు విశేష పూజలు నిర్వహించారు. భక్తుల శివసామస్మరణతో వేదమంత్రాల నడుమ గంగాధర మండపం చుట్టూ స్వర్ణరథం కదిలింది. రథం ఎదుట కళా బృందాల కోలాటం, డోలు వాయిద్యం, జానపద కళారూపాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఈవో శ్రీనివాసరావు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.


చిన్న దోమే కదా.. అని అశ్రద్ధ చేస్తే ప్రాణాలు హరిస్తుంది. వర్షాలు కురవగానే దోమలు ముసురుకుంటాయి. ఇంటా బయట తేడా లేకుండా స్వైర విహారం చేస్తాయి. వర్షాకాలంలో దోమల బెడద విపరీతంగా ఉంటుంది. ఇదే సమయంలో దోమల ద్వారా డెంగీ, మలేరియా, చికున్‌గున్యా తదితర వ్యాధులు వ్యాపిస్తుంటాయి. పైగా వర్షాలు కురుస్తున్న వేళ దోమల తీవ్రత అధికంగానే ఉంటుంది. ఇలాంటి సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. దోమకాటు వల్ల వచ్చే వ్యాధుల నివారణకు సంబంధించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రపంచ దోమల నివారణ దినం నిర్వహిస్తున్నారు. దోమల కారణంగా మలేరియా వ్యాధి వ్యాపిస్తుందని 1897 ఆగస్టు 20లో బ్రిటీష్ వైద్యాధికారి సర్ రోనాల్డ్ రాస్ కనుగొన్నాడు. ఆ రోజును గుర్తు చేసుకుంటూ ప్రతి సంవత్సరం ఆగస్టు 20న ప్రపంచ దోమల నివారణ దినం నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది మరింత సమానమైన ప్రపంచం కోసం మలేరియాకు వ్యతిరేకంగా పోరాటాన్ని వేగవంతం చేయాలన్న నినాదాన్ని ఇచ్చింది.

- కర్నూలు హాస్పిటల్ (ఆంధ్రజ్యోతి)





మశకం మహా ప్రమాదం..!



- వర్షాకాలంలో దోమల బెడద అధికం
- చిన్నకాటుతో ప్రాణాంతక వ్యాధులు
- నీటి నిల్వలే వాటి ఆవాసాలు
- నేడు ప్రపంచ దోమల నివారణ దినం

ఉమ్మడి జిల్లాలో మలేరియా, డెంగీ, చికున్ గున్యా కేసులు పెరుగుతున్నాయి. ప్రభుత్వ లెక్కల ప్రకారం ఎక్కడా మలేరియా, డెంగీ మరణాలు కనిపించవు. ఈ ఏడాది జనవరి నుంచి ఆగస్టు వరకు డెంగీ కేసులు 268 నమోదయ్యాయి. వీటిలో కర్నూలు జిల్లాలో 182 కేసులు, నంద్యాల జిల్లాలో 86 కేసులు వెలుగు చూశాయి. ఇక మలేరియా కేసులు నంద్యాల జిల్లాలో 12 కాగా కర్నూలు జిల్లాలో 8 కేసులు వచ్చాయి. చికున్ గున్యా కర్నూలు జిల్లాలో 11 కేసులు రాగా, నంద్యాల జిల్లాలో ఒక్క కేసు నమోదైంది. డెంగీ కేసులు సి.బెళగల్ మండలంలో అత్యధికంగా 25 కేసులు నమోదు కావడం ఆందోళన కలిగిస్తోంది. ఆ తర్వాత క్రిష్ణగిరి పీహెచ్‌సీలో 13 కేసులు, హాలహర్వి 8, ఉలిందకొండ పీహెచ్‌సీలో 8, లద్దగిరి పీహెచ్‌సీలో 8, మలేరియా కేసుల్లో కర్నూలు అర్బన్‌లో రెండు కేసులు వచ్చాయి.

డెంగీ:
ఆడ ఏడిస్ రకం దోమకాటు వల్ల డెంగీ వ్యాప్తి చెందుతుంది. ఈ దోమలు ఇళ్లలోని నీటి నిల్వలో మాత్రమే పెరుగుతాయి. పగటి పూట మాత్రమే కుడుతాయి. ఒక్కసారి వచ్చిన జ్వరం 7నుంచి 10 రోజులకు మళ్లీ వస్తుంది. వర్షాలు మొదలయ్యే సమయంలో దీని ప్రభావం కాస్త ఎక్కువగా ఉంటుంది.

మలేరియా
చలి వణుకుతో కూడిన తీవ్రమైన జ్వరం, తలనొప్పి, వికారం వాంతులు ఈ వ్యాధి వర్షాకాలంలో ప్లాస్మోడియం పరాన్న జీవుల వల్ల వస్తుంది. దోమకాటు తర్వాత 10 నుంచి 15 రోజుల తర్వాత కనిపిస్తుంది. పిల్లలు, గర్భవతులకు ఈ వ్యాధి ప్రమాదకరమైంది.

చికున్‌గున్యా
ఆకస్మాత్తుగా వచ్చే తీవ్రమైన జ్వరం, తలనొప్పి, ఒళ్లునొప్పులు, వ్యాధి వచ్చినప్పుడు జ్వరంతో పాటు కీళ్ల నొప్పులు కూడా వచ్చి ప్రత్యేకించి కీళ్ల చిన్న కీళ్ల దగ్గర ఎక్కువగా బాధిస్తాయి. ఈ వ్యాధి ఆడ ఏడిస్ దోమకాటుతో వస్తుంది. ఈ వ్యాధి గ్రామంలో ఎక్కువ మందికి ఒకేసారి వచ్చే అవకాశం ఉంది.

3,500 రకాల దోమలు

ప్రపంచ వ్యాప్తంగా 3,500 రకాల దోమలు ఉన్నాయి. అందులో 400 రకాలు మన దేశంలో ఉన్నాయి. అయితే.. ఈ దోమలన్నీ మనల్ని కుట్టేవి రోగాల్ని తెచ్చేవి కావు. దోమ జీవితకాలం 28 నుంచి 30 రోజులు జీవిస్తుంది. ప్రతి మూడు రోజులకు ఒకసారి 100 నుంచి 150 గుడ్లు పెడుతుంది. దోమ గుడ్డు పెట్టిన 7 నుంచి 8 రోజుల్లో దోమగా మారుతుంది. దోమ జీవిత చరిత్రలో గుడ్లు, లార్వా, ప్యూపా, ప్రౌఢ దశలు ఉంటాయి. మన ఇంట్లో వాడే నీళ్లలో లార్వాలను మనం పురుగులు అంటాం. అది సరికాదు.. లార్వా దశ నుంచి 4 రోజుల తర్వాత అవి దోమలుగా మారుతాయి. ఎప్పుడయితే లార్వాలను మన ఇంట్లో చూసినప్పుడు ఆ నీటిని మట్టినేలపైగానీ, సిమెంటు రోడ్డు మీద పారవేయాలి. అలా అయితే దోమ చనిపోతుంది.



దోమల నివారణకు చర్యలు

గ్రామాల్లో, పట్టణాల్లో నీటి నిల్వలు ఉండే ప్రదేశాల్లో నీరు లేకుండా తగిన చర్యలు తీసుకోవడంతో పాటు మురుగు కాలువల్లో నీరు బ్లాక్ అయిన పక్షంలో వెంటనే శుభ్రం చేయించాలి. పారిశుధ్యం, నీటి ట్యాంకుల క్లీనింగ్, క్లోరినేషన్ ప్రక్రియను చేపట్టాలి. 0 నుంచి 5 సంవత్సరాల వయస్సు ఉన్న పిల్లలకు, గర్భవతులకు ఎవరికైనా జ్వరం వస్తే దగ్గరలో ఉండే పీహెచ్‌సీలకు వెళ్లాలి. 2030 నాటికి భారతదేశాన్ని మలేరియా రహిత దేశంగా చేయాలన్న లక్ష్యాన్ని ప్రజలు సహకరించాలి. డెంగీ, మలేరియా, చికున్‌గున్యా వ్యాధులకు వైద్యుల సలహాల మేరకు చికిత్స పొందాలి.

● డాక్టర్ పి.శాంతికళ, డీఎంహెచ్‌వో, కర్నూలు



వర్షాకాలంలో అప్రమత్తంగా ఉండాలి

ఇళ్లు, పరిసర ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండటం, పారిశుధ్యం లోపించడం వంటి కారణాలతో వర్షాకాలంలో దోమల వల్ల పలు వ్యాధులు వ్యాప్తి చెందుతుంటాయి. ముఖ్యంగా వర్షాకాలంలో దోమల వల్ల వచ్చే వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. చలితో కూడిన జ్వరం మూడు రోజులు ఉంటే మలేరియాగా భావించాలి. నీటి నిల్వలను వారానికి ఒకసారి ఖాళీ చేసి ఆరబెట్టి నీళ్లు పట్టుకోవాలి.

● డాక్టర్ సి.లక్ష్మి ప్రసాద్, సీనియర్ ఫిజిషియన్, కర్నూలు



పరిశుభ్రత ముఖ్యం



దోమలు పుట్టకూడదు.. కుట్టకూడదు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. నీరు నిల్వ లేకుండా చూసుకోవాలి. ఉదయం, సాయంత్రం వేళలో సూర్యోదయం, సూర్యాస్తమయం సమయాల్లో ఇంటి తలుపులు, కిటికీలు వేసుకోవాలి. దోమతెరలు తప్పక వాడాలి. ఇంటి కిటికీలకు తలుపులకు జాలీలు బిగించుకోవాలి. మున్సిపల్, పంచాయతీ సిబ్బంది ప్రతి వారం యాంటీ లార్వా ఆపరేషన్ నిర్వహించి మురుగు కాలువల్లో బ్లాకులు లేకుండా చేయాలి. వాటర్ ట్యాంకులు, ఇంటిలో నీటి నిల్వలు మీద దోమలు చొరబడని మూతలు వేయాలి.

● ఏ.నూకరాజు, జిల్లా మలేరియా అధికారి, కర్నూలు

ఆత్మకూరులో నన్నారీ తయారీ కేంద్రం

5వ పేజీ తరువాయి

తద్వారా గిరిజనులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు. నల్లమలలోని చెంచు గిరిజనులందరికి ఆధార్, రేషన్ కార్డులను మంజూరు చేసి సంక్షేమ పథకాలను అందిస్తామని తెలిపారు. ఎన్‌ఆర్‌ఈజీఎస్ ద్వారా గిరిజన గూడేలకు అటవీ శాఖతో అభ్యంతరాలు తలెత్తకుండా రహదారులను ఏర్పాటు చేస్తామని అన్నారు. కాగా శ్రీశైలంలో గిరిజనులకు ప్రస్తుతం కేటాయించిన దుకాణాల కంటే అదనంగా దుకాణాలను కేటాయించేలా దేవస్థానం అధికారులు శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. అదేక్రమంలో గిరిజనులకు తక్కువ ధరలకే దుకాణాలను కేటాయించాలని ఆదేశించారు. ఇదిలావుంటే ఉచిత బస్సు పథకం మహిళలకు చంద్రన్న ఇచ్చిన వరం లాంటిదని అన్నారు. అయితే ఈ పథకం పట్ల కొందరు విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందని అన్నారు. ఆత్మలతో మాట్లాడే.. పిచ్చోళ్ల గురించి తాను మాట్లాడనని పరోక్షంగా మాజీ సీఎం జగన్‌ను విమర్శించారు. అనంతరం శ్రీశైలం ఐటీడీఏ ప్రచార వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సమావేశంలో ట్రైబర్ వెల్ఫేర్ కమిషనర్ సదాభార్గవి, కలెక్టర్ రాజకుమారి, నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్తా జయసూర్య, ఈవో శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఐసీడీఎస్ పనితీరుపై సమీక్ష

నంద్యాల జిల్లా పరిధిలోని స్త్రీ, శిశు సంక్షేమ శాఖకు సంబంధించి మంత్రి గుమ్మడి సంధ్యారాణి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. జిల్లాలోని ఆరు ఐసీడీఎస్ ప్రాజెక్టల పరిధిలో 1,663 అంగన్‌వాడీ కేంద్రాలు ఉండగా వీటిలో 1,620 ప్రధాన, 43 మినీ అంగన్‌వాడీలు ఉన్నట్లు తెలిపారు. 2 వర్కర్లు, 2 మినీ వర్కర్లు, 40 హెల్పర్లు పోస్టులు ఖాళీగా ఉన్నట్లు గుర్తించి వాటిని భర్తీ చేయాలన్నారు. బాల సంజీవని పోషణ పథకాలు విజయవంతంగా అమలు అవుతున్నాయన్నారు. గర్భిణులు, బాలింతలతో పాటు చిన్నారులకు ఉచితంగా గుడ్లు, పాలు, మల్టిగ్రేన్, పిండి తదితర పోషకాహారం అందిస్తున్నట్లు చెప్పారు. పథకాల ద్వారా లక్ష మంది లబ్ధిదారులకు ప్రయోజనం కలుగుతోందన్నారు. 2024లో ఏర్పడిన శిశు సంరక్షణ యూనిట్ ద్వారా 157 మంది పిల్లలను రక్షించినట్లు తెలిపారు. బాల్యవివాహాలు, పీఓసీఎస్ఓ బాల కార్మిక కేసుల్లో చర్యలు తీసుకున్నామన్నారు. వైద్య, కౌన్సెలింగ్ సేవలను అందిస్తున్నట్లు వివరించారు. మహిళలు, పిల్లల సంక్షేమం కోసం తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యం కల్పిస్తున్నట్లు వెల్లడించారు.

మట్టిలో మాణిక్యం

- హోటల్‌లో పనిచేస్తూనే పీహెచ్‌డీ
- తల్లిదండ్రుల కళ్లల్లో ఆనందం ● ఓయూ నుంచి డాక్టరేట్ పట్టా అందుకున్న క్రాంతికుమార్



డాక్టరేట్‌ను చూపుతున్న క్రాంతికుమార్

ఆదోని, ఆగస్టు 19 (ఆంధ్రజ్యోతి): హోటల్ నడుపుతూ జీవనం సాగిస్తున్న తల్లిదండ్రులకు చేదోడు వాదోడుగా ఉంటూ అక్కడే పనిచేస్తూ పీహెచ్‌డీ పూర్తిచేశాడు. ఆదోని పట్టణంలోని ఎన్‌డీబీఎల్ కాలనీకి చెందిన ఆంజనేయ, మల్లమ్మ దంపతుల కుమారుడు క్రాంతికుమార్. తల్లిదండ్రుల కళ్లల్లో ఆనందాన్ని నింపాడు. హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ(ఓయూ) స్నాతకోత్సవ వేడుకల్లో ఇస్రో ఛైర్మన్ డాక్టర్ నారాయణ చేతులమీదుగా డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. ఆయన డిగ్రీ ఆదోని ఆర్ట్స్ కళాశాలలో పూర్తి చేసి, ఎమ్మెస్సీ కెమిస్ట్రీ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో చదివారు. ఆయన కెమిస్ట్రీ 'డిజైన్ అండ్ ఫ్యాబ్రికేషన్ ఆఫ్ మెటల్ ఆక్సైడ్ అండ్ సల్ఫైడ్ అంశంపై పరిశోధన చేసి ప్రొఫెసర్ డాక్టర్ విజయ్‌కుమార్‌కు పత్రాన్ని సమర్పించారు. దీంతో క్రాంతి కుమార్‌కు డాక్టరేట్ ప్రదానం చేశారు. ప్రస్తుతం ఆయన ఎమ్మిగనూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అధ్యాపకుడిగా పని చేస్తున్నారు.

29 నుంచి తెలుగు భాషా దినోత్సవాలు

- విద్యార్థులు, యువత, కళాకారులకు పోటీలు
- టీజీవీ కళాక్షేత్రం ఆధ్వర్యంలో నిర్వహణ



కర్నూలు కల్చరల్, ఆగస్టు 19 (ఆంధ్రజ్యోతి): మాతృభాష దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆగస్టు 29 నుంచి 31వ తేదీ వరకు మూడు రోజుల పాటు తెలుగు భాషా దినోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు టీజీవీ కళాక్షేత్రం సంకల్పించింది. తెలుగు వ్యవహారిక భాషా పితామహుడు గిడుగు రామమూర్తి పంతులు జయంతి సందర్భంగా మూడు రోజుల పాటు వేడుకలు, విద్యార్థులు, యువత, కళాకారులకు పోటీలు నిర్వహించనుంది. ఈ మేరకు టీజీవీ కళాక్షేత్రం అధ్యక్షులు కళారత్న పత్తి ఓబులయ్య మంగళవారం వివరాలను వెల్లడించారు. 29న ఉదయం 10 గంటలకు 'విద్యా బోధనలో తెలుగు భాష' అనే అంశంపై హైస్కూల్, కళాశాలల విద్యార్థులకు పోటీలు ఉంటాయని తెలిపారు. హైస్కూలు విద్యార్థులను జూనియర్స్‌గా, ఇంటర్, డిగ్రీ, ఇంజనీరింగ్, పీజీ విద్యార్థులను సీనియర్స్‌గా పరిగణిస్తామని తెలిపారు. ప్రతి విభాగంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతుల కింద రూ.5వేలు, రూ.3వేలు, రూ.2 వేలు నగదు ప్రోత్సాహకాలు, జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలు అందజేస్తామని తెలిపారు. వీటితో పాటు మరో ఐదుగురు విద్యార్థులకు ఆయా విభాగాల్లో కన్సొలేషన్ బహుమతులు ఉంటాయని తెలిపారు. పోటీల్లో పాల్గొనే విద్యార్థులు ఈనెల 25లోగా సంబంధిత పాఠశాల, కళాశాలల యాజమాన్యం నుంచి తమ పేర్లను వాట్సాప్ ద్వారా పంపవచ్చన్నారు. ఒక్కో విద్యాసంస్థ నుంచి నలుగురు విద్యార్థులకు మాత్రమే అవకాశం ఉంటుందన్నారు. పేర్ల నమోదుకు 99892 65632 నంబర్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. లేదా సీ.క్యాంప్ రైతు బజార్ వద్ద ఉన్న టీజీవీ కళాక్షేత్రంలో కూడా అందజేయవచ్చని తెలిపారు.

30న ఏకపాత్రాభినయ పోటీలు

తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా ఈనెల 30న ఉదయం 10 గంటలకు టీజీవీ కళాక్షేత్రంలో ఏకపాత్రాభినయ పోటీలు కర్నూలు, నంద్యాల జిల్లా రంగస్థల కళాకారులకు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పౌరాణిక, చారిత్రక నాటక అంశాలపై ఈ పోటీ ఉంటుందన్నారు. పోటీల్లో పాల్గొనే కళాకారులు తాము ప్రదర్శించే పాత్రల వివరాలు జీవీ శ్రీనివాసరెడ్డి, సెల్ నెం.92912 06030 లేదా గాండ్ల లక్ష్మన్న సెల్ నెం. 90003 85480కు వాట్సాప్ చేయవచ్చని తెలిపారు. ప్రథమ బహుమతి రూ.5వేలు, ద్వితీయ బహుమతి రూ.3 వేలు, తృతీయ బహుమతి రూ.2వేలతో పాటు ఐదు కన్సొలేషన్ బహుమతులు ఉంటాయని తెలిపారు. ప్రదర్శన 15 నిముషాలు మాత్రమే ఉండాలని, ఈనెల 31న సాయంత్రం ముగింపు వేడుకల్లో అతిథులతో బహుమతి ప్రదానం ఉంటుందని తెలిపారు. అనంతరం 'ఎవరు' సాంఘిక నాటిక ప్రదర్శన ఉంటుందన్నారు.

జోరు వాన

5వ పేజీ తరువాయి



సుంకేసుల బ్యారేజీ నుంచి 1,26,412 క్యూసెక్కులు విడుదల చేయడంతో తుంగభద్ర అంచుల్లో వరద ప్రవహిస్తుంది. మునగాల పాడు నుంచి జోహరాపురం వరకు దాదాపు ఐదు కిలో మీటర్లు నగరం అంచుల్లో తుంగభద్ర ప్రవహిస్తుంది. పంచలింగాల సమీపంలో హైదరాబాద్ - బెంగళూరు జాతీయ రహదారి-44 వంతెన, రోజా దర్గా సమీపంలో 120 ఏళ్ల నాడు అంటే 1905లో తుంగభద్రపై నిర్మించిన రైల్వే వంతెన (బిడ్జి) దాటుతూ, నగర అంచులను ముద్దాడుతూ పరుగులు పెడుతున్న తుంగ భద్రమ్మ జల అందాలు ప్రకృతి ప్రేమికులను కనువిందు చేస్తున్నాయి. నేషనల్ హైవే, సంకల్‌బాగ్ ప్రాంతాల్లో ప్రకృతి ప్రేమికులు నది ప్రవాహ అందాలను వీక్షిస్తూ పులకరించిపోయారు.

శ్రీశైలానికి పోటెత్తిన వరద

తెలుగు రాష్ట్రాల జీవనాడి శ్రీశైలం జలాశయానికి వరద పోటెత్తింది. సుంకేసుల బ్యారేజీ (తుంగభద్ర నది) నుంచి 1,36,587 క్యూసెక్కులు, జూరాల (కృష్ణా నది) నుంచి 2,36,437 క్యూసెక్కులు కలిపి 3,73,024 క్యూసెక్కులు వరద వచ్చి చేరుతుంది. డ్యాం గరిష్ట నీటిమట్టం 885 అడుగులు, నీటి నిల్వ సామర్థ్యం 215.8 టీఎంసీలు కాగా, 887.70 అడుగుల వద్ద 197.46 టీఎంసీలు నిల్వ చేసి, 10 క్రస్టుగేట్లు 12 మీటర్లు ఎత్తి స్పిల్‌వే ద్వారా 3,04,690 క్యూసెక్కులు, తెలంగాణ, ఏపీ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు ద్వారా 65,468 క్యూసెక్కులు కలిపి 3,70,158 క్యూసెక్కులు దిగువన నాగార్జున సాగర్‌కు వదిలేస్తున్నారు. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుంచి 30వేలు సీమ కాలువలకు విడుదల చేయగా, హంద్రీనీవా కాలువకు మాల్యాల లిఫ్ట్ ద్వారా 2,818 క్యూసెక్కులు ఎత్తిపోస్తున్నారు.

ఆర్డీఎస్ ఆనకట్టపై ఉధృతంగా వరద

కోసిగి, ఆగస్టు 19 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అగసనూరు సమీపంలో ఉన్న ఆర్డీఎస్ ఆనకట్ట మీద ఐదు అడుగుల మేర వరద ప్రవహిస్తోంది. కడిదొడ్డి గ్రామంలో సుమారు 80ఎకరాల మేర వరి పైరు నీట మునిగింది. ఇప్పుడిప్పుడే వరినాట్లు వేసుకున్నామని, వరద రావడంతో పంటలు నీట మునిగాయని రైతులు గోతులదొడ్డి ఎల్లయ్య, భోంపల్లి నగేష్, విజయకుమార్, మబ్లం అమ్రేష్, కల్లూరు హనుమప్ప ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అగసనూరు, సాతనూరు, కడిదొడ్డి, కందుకూరు, తుమ్మిగనూరు గ్రామాల్లో నదీతీర ప్రాంతాల్లో పంటలు, మోటార్లు నీట మునిగాయి.

అధిక వర్షం.. తప్పని అవస్థలు

జిల్లాలో ఆగస్టు సాధారణ వర్షపాతం 71.2 మిల్లీ మీటర్లు కాగా, 182.6 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. సాధారణం కంటే 156 శాతం ఎక్కువ వర్షం పడింది. మూడు రోజుల వర్షం రికార్డులు పరిశీలిస్తే 17న 287.4 (జిల్లా సగటు 11.1 మి.మీలు), 18న 490.4 (జిల్లా సగటు 18.9 మి.మీలు), మంగళవారం 184 మిల్లీ మీటర్లు (జిల్లా సగటు7.1) వర్షపాతం నమోదు అయ్యింది.



ప్రకృతిమాత ప్రకోపం

ప్రకృతిమాత కన్నెర్ర చేస్తే ఎలా ఉంటుందో కళ్లకు కట్టినట్లు చూపించాడు చిత్రకారుడు చింతలపల్లె కోటేష్. తుఫాన్ ప్రభావంతో ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల్లో భారీగా వర్షాలు కురుస్తున్నాయి. ప్రజలు, రైతులకు కంటికి కునుకు లేకుండా పోతోంది. వాగులు, వంకలు, నదులు, చెరువులు నిండిపోయాయి. పంట పొలాల్లో వర్షపు నీరు నిల్వ ఉండటంతో పంటలు నాశనమవుతున్నాయి. జలప్రళయంతో ప్రజలు పడుతున్న కష్టాలు, రైతుల వేదన, వర్షపునీటితో పంటలు దెబ్బతిన్న దృశ్యాలు, ప్రజలు, రైతులు ప్రకృతి మాత ముందు మోకరిల్లి త్రికరణ శుద్ధితో ప్రకృతి మాత శాంతించు తల్లీ అని వేడుకున్నట్లు చిత్రం వేసి చిత్రకారుడు శభాష్ అనిపించుకున్నారు.



చిత్రాన్ని గీస్తున్న చిత్రకారుడు కోటేష్



● నంద్యాల కల్చరల్, ఆంధ్రజ్యోతి

మాన్యం భూములను కాపాడుకోవాలి : ఆర్జేసీ



మాట్లాడుతున్న చంద్రశేఖర్ ఆజాద్

మహానంది, ఆగస్టు 19 (ఆంధ్రజ్యోతి): ఆలయాలకు చెందిన మాన్యం భూములను కాపాడుకోవాల్సిన బాధ్యత ఆయా అధికారులదేనని దేవదాయ శాఖ రాయలసీమ మల్టీజోన్-2 రీజినల్ జాయింట్ కమిషనర్ చంద్రశేఖర్ ఆజాద్ తెలిపారు. మంగళవారం మహానంది క్షేత్ర పరిధిలోని టీటీడీ కల్యాణ మండపంలో రాయలసీమ మల్టీజోన్-2 పరిధిలోని ఆలయాల ఈవోలతో మాన్యం భూముల పరిరక్షణపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయాలకు చెందిన మాన్యం భూములు అన్యాక్రాంతం కాకుండా సిబ్బంది పరిరక్షించాలన్నారు. పురాతన ఆలయాలను కాపాడుకోవడంతో పాటు విలువైన భూములను కూడా రక్షించాలని ఆదేశించారు. కొన్ని ఆలయాలకు చెందిన సిబ్బంది సమావేశానికి పూర్తి సమాచారంతో రాక పోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వచ్చే సమావేశానికి అయినా పూర్తి స్థాయి సమాచారంతో పాటు నివేదికలతో రావాలని ఆదేశించారు. అనంతరం ఆయా ఆలయాల పరిస్థితులపై ఈవోలతో చర్చించారు. ఈ కార్యక్రమంలో దేవదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ పట్టెం గురుప్రసాద్, ఉమ్మడి జిల్లాల అధికారులు సుధాకర్‌రెడ్డి, మోహన్, మహానంది దేవస్థానం ఈవో నల్లకాల్వ శ్రీనివాసరెడ్డి, ఈవోలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మహానందిలో పలు విభాగాల తనిఖీ

మహానంది క్షేత్రంలో భక్తులకు అన్ని వసతులు సమకూర్చి మరింతగా తీర్చిదిద్దాలని రాయలసీమ జోన్ మల్టీజోన్-2 దేవదాయ శాఖ రీజినల్ జాయింట్ కమిషనర్ చంద్రశేఖర్ ఆజాద్ అన్నారు. మంగళవారం మహానంది క్షేత్రంలో ఆర్జేసీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ పరిసరాలను తనిఖీ చేశారు. దర్శనం కోసం వచ్చే భక్తులకు క్షేత్రంలో పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేయాలని ఆలయ ఈవో నల్లకాల్వ శ్రీనివాసరెడ్డిని ఆదేశించారు. క్షేత్రంలో ఎలాంటి అవినీతి, అక్రమాలకు ఆస్కారం ఇవ్వరాదన్నారు. ప్రసాదాల కౌంటర్‌ను తనిఖీ చేసి లడ్డూ, పులిహోర నాణ్యతగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ ఎర్రమల్ల మధు, పర్యవేక్షకుడు శశిధర్‌రెడ్డి, సుబ్బారెడ్డి, నాగమల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

హెల్త్ కేర్ కోర్సులకు దరఖాస్తులు

కర్నూలు హాస్పిటల్, ఆగస్టు 19 (ఆంధ్రజ్యోతి): సెక్రటరీ ఏపీ స్టేట్ అలైడ్ అండ్ హెల్త్ కేర్ సర్వీసెస్ డిప్లమో కోర్సులకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు కేఎంసీ ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ సాయి సుధీర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్మీడియట్ అర్హత కలిగిన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను సెప్టెంబరు 8వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు కర్నూలు మెడికల్ కాలేజీలో రూ.100 రుసుం చెల్లించి పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. పోస్టు ద్వారా వచ్చిన దరఖాస్తులు స్వీకరించబడవన్నారు. దరఖాస్తులు ఏపీఎస్ఏహెచ్‌పీసీ.సీవో.ఇన్ వెబ్‌సైట్‌లో లభిస్తాయనీ, సెప్టెంబరు 19వ తేదీ కాలేజీలో కోర్సులకు కౌన్సెలింగ్ జరుగుతుందన్నారు. ఇంటర్ లేదా తత్సమాన విద్యార్హత కలిగిన అభ్యర్థులు మాత్రమే దరఖాస్తులు చేసుకోవాలని ఇంటర్‌లో బైపీసీ చదివిన విద్యార్థులకు మొదటి ప్రాధాన్యం ఉంటుందన్నారు.

డీఎస్సీ నియామకాలపై కసరత్తు

- ఖాళీల వివరాలు పంపాలన్న ఉన్నతాధికారులు
- పోస్టుల భర్తీతో బదిలీ అయిన రిలీవ్ కాని వారికి ఊరట
- కటాఫ్ మార్కులపై అభ్యర్థుల్లో టెన్షన్
- మిగిలిన ఖాళీల్లో విద్యా వలంటీర్లకు ఛాన్స్?



ఆలూరు, ఆగస్టు 19 (ఆంధ్రజ్యోతి): మెగా డీఎస్సీ-2025 రిక్రూట్‌మెంట్ ద్వారా నియామకాలను పూర్తి చేసేందుకు విద్యాశాఖ కసరత్తు ప్రారంభించింది. ఉమ్మడి కర్నూలు జిల్లాలో ప్రభుత్వ, జెడ్పీ, మున్సిపల్ యాజమాన్యాల్లో మొత్తం 2645 ఉపాధ్యాయ ఉద్యోగాలను భర్తీ చేయనుంది. డీఎస్సీలో అభ్యర్థులు సాధించిన మార్కులను విడుదల చేసిన విద్యాశాఖ తదుపరి మెరిట్ జాబితా, రిజర్వేషన్ కం రోస్టర్ మార్గదర్శకాల మేరకు సెలక్షన్ జాబితా, అభ్యర్థుల సర్టిఫికెట్ల వెరిఫికేషన్, పోస్టింగ్‌కు కౌన్సెలింగ్ ద్వారా నియామకాల ప్రక్రియను పూర్తిచేయాల్సి ఉంది. ఈనేపథ్యంలోనే నియామకాల ప్రక్రియలో భాగంగా జిల్లాల వారీగా వివరాలను పంపాలని ఉన్నతాధికారులు ఆదేశించారు. డీఎస్సీ-2025లో ఉమ్మడి కర్నూలు జిల్లాలో నోటిఫై చేసిన మొత్తం పోస్టుల సంఖ్యను మేనేజ్‌మెంట్, కేటగిరీ, మీడియం, సబ్జెక్టుల వారీగా పంపాలని సూచించారు. ఈనెల 31వ తేదీ నాటికి ఏర్పడే ఖాళీల సంఖ్యను ఇదే ఫార్మెట్‌లో అందజేయాలని కోరారు. ఎంపికైన అభ్యర్థులకు పోస్టింగ్‌లు కేటాయించేందుకు పాఠశాలల వారీగా ఖాళీల వివరాలు, అసలు టీచరే లేకుండా కేటగిరీ-3/4లో ఉన్న స్కూళ్ల వివరాలు, ఇటీవల జరిగిన సాధారణ బదిలీల్లో నూతన స్థానాలకు బదిలీ అయిన రిలీవర్ లేక పాత స్కూల్‌లోనే కొనసాగుతుంటే ఆ స్కూలు వివరాలు, 50 శాతం మందికి పైబడి టీచర్లు కూడా లేని పాఠశాలలు, కేటగిరీ- 3/4ల్లోని స్కూళ్లలో ఇంకా ఎన్ని వెకెన్సీలు భర్తీ చేయాల్సిన అవసరం ఉంది. తదితర వివరాలన్నింటినీ సేకరించడానికి ఉమ్మడి జిల్లాస్థాయిలో ఈనెల 18న బృందాలను ని యమించారు. నిర్దీత ఫార్మెట్‌లో క్షేత్రస్థాయి నుంచి డేటాను తీసుకోవాలని ఆదేశించారు. తాజా పరిణామాల నేపథ్యంలో మెగా డీఎస్సీ-2025 రిక్రూట్‌మెంట్ ఈ మండలాల్లోని టీచర్ పోస్టులన్నీ భర్తీ కావడంతో పాటు బదిలీ ఖరారైనప్పటికీ రిలీవర్ లేక ఇప్పటికీ పాత స్థానాల్లోనే కొనసాగుతున్న ఉపాధ్యాయులకు ఊరట లభించడం ఖాయమని చెప్పవచ్చు.

ర్యాంక్ కార్డు మార్కుల ఆధారంగా..

ర్యాంక్ కార్డులో వచ్చిన మార్కుల ఆధారంగా ఉపాధ్యాయ ఉద్యోగం వస్తుందా రాదా ప్రభుత్వం మెరిట్, రోస్టర్ ఆధారంగా ఎన్ని మార్కులకు కటాఫ్ రావొచ్చు అనే ఆందోళనలో అభ్యర్థులు తలమునకలవుతున్నారు. మరోవైపు సోషల్ మీడియాలో కటాఫ్ మార్కులపై వస్తున్న పోస్టింగ్‌లతో కొందరిలో ఆశలు... మరికొందరిలో నిరాశ వ్యక్తమవుతున్నాయి. రేపటిలోగా మెరిట్ లిస్ట్ కూడా విడుదల చేసే అవకాశం ఉంది. ఈనెల 21న ఎంపికైన అభ్యర్థులకు కౌన్సెలింగ్ నిర్వహించేం దుకు విద్యాశాఖ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందుకోసం ఉమ్మడి జిల్లాల నుంచి కౌన్సెలింగ్ కోసం హెచ్‌ఎంలు, కంప్యూటర్ ఆపరేటర్లను డిప్యుటేషన్ వేస్తూ డీఈఓ ఉత్తర్వులు జారీ చేశారు.

ఖాళీలను గుర్తిస్తున్నాం



ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఖాళీగా ఉన్న పోస్టుల వివరాలు, ఏ స్కూల్‌లో ఏ సబ్జెక్ట్ పోస్టు ఖాళీగా ఉంది. బదిలీల తర్వాత ఏర్పడే ఖాళీలు, ఇప్పటివరకు పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయుల ఖాళీలు, తదితర వివరాలను పంపాలని విద్యాశాఖ నుంచి ఆదేశాలు వచ్చాయి. రోస్టర్, మెరిట్, కటాఫ్ మార్కులు క్యాటగిరీల వారీగా ప్రభుత్వం నిర్ణయించనుంది. డీఎస్సీలో ప్రకటించిన పోస్టులు భర్తీ చేశాక మిగిలిన ఖాళీలను విద్యా వలంటీర్ల ద్వారా భర్తీ చేస్తాం.

● శామ్యూల్‌పాల్, డీఈవో, కర్నూలు

కూలిన మట్టి మిద్దెలు

కౌతాళం, ఆగస్టు 19 (ఆంధ్రజ్యోతి): బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు పంటలతో పాటు ఇళ్లు కూడా దెబ్బతినడంతో ప్రజలు భయాందోళన చెందుతున్నారు. మండల కేంద్రమైన కౌతాళంలోని ఎస్సీ కాలనీలో సోమవారం రాత్రి కాలనీకి చెందిన కుమార్, అంజిలకు చెందిన మట్టి ఇళ్లు అధిక తేమతో కూలిపోయాయి. ఆ సమయంలో ఇంట్లో ఎవరు లేకపోవడంతో ప్రాణాపాయం తప్పిందని బాధితులు తెలిపారు. ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.



కూలిన మట్టి మిద్దెను చూపుతున్న బాధితులు

ముదుమలగుర్తిలో కూలిన ఇళ్లు

కోడుమూరు రూరల్: మండలంలోని ముదుమలగుర్తిలో రెండు ఇళ్లు కూలాయి. వివరాలు ఇలా ఉన్నాయి.. స్థానిక ఎస్సీ కాలనీలో మాధవస్వామి తండ్రి కాటెన్నతో కలిసి ఉదయం భోజనం చేసి ఇంటి బయట ఉన్నారు. భార్యాపిల్లలు బంధువుల ఊరికి వెళ్లడంతో తండ్రీకొడుకు ఇద్దరే ఉన్నారు. వర్షాలకు ఇంటి పైకప్పు ఒక్కసారి కూలింది. ఆ సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. అలాగే బీసీ కాలనీలో కురువ చిన్నరామదాసు భార్యాపిల్లలతో నిద్రిస్తుండగా తమ ఇంట్లో అర్ధరాత్రి మట్టిరాలడం గమనించి బయటకు పరుగులు తీశారు. కొద్దిసేపటికే గోడ కూలింది. దీంతో చిన్నరామదాసు కుటుంబం ప్రమాదం నుంచి బయటపడింది. ప్రభుత్వమే ఆదుకోవాలని బాధితులు కోరారు.



బాధితుడు మాధవ స్వామి ఇల్లు

పిచ్చి కుక్క స్వైరవిహారం..

- ఆరుగురికి గాయాలు

గడివేముల, ఆగస్టు 19 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మంచాలకట్ట గ్రామంలో మంగళవారం పిచ్చి కుక్క స్వైరవిహారం చేసింది. వీధుల వెంట తిరుగుతూ నడుచుకుంటూ వెళ్తున్న చిన్నారులపై దాడిచేసి తీవ్రంగా గాయపరిచింది. ఈ దాడిలో వెంకటరాఘవేంద్ర, రష్మిక, మరో నలుగురు గాయాలపాలయ్యారు. వీరు గడివేముల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స చేయించుకున్నారు. గ్రామంలో కుక్కల బెడదను నియంత్రించాలని ప్రజలు అధికారులను కోరారు.

అదుపు తప్పిన ఆటో.. ఒకరి మృతి

ఆలూరు, ఆగస్టు 19 (ఆంధ్రజ్యోతి): గుంతకల్లుకు ఉల్లిగడ్డల లోడుతో వెళ్తున్న ఆటో బోల్తాపడి ఒకరు మృతిచెందారు. వివరాల మేరకు.. మంగళవారం ఆటో త్రిబెళగల్ సమీపంలో అదుపు తప్పి అందులో ప్రయాణిస్తున్న చిప్పగిరి మండలం నగరడోణ గ్రామానికి చెందిన విరుపాక్షి(38) అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడి భార్య సుంకమ్మ ఇప్పటికే మృతిచెందింది. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు ఆలూరు పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. డ్రైవర్‌కు గాయాలు కాలేదని, కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ మహబూబ్ బాషా తెలిపారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి..

మంత్రాలయం, ఆగస్టు 19 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రాఘవేంద్రపురం గ్రామానికి చెందిన ముల్లా అబ్దుల్ బాషా (53) అనే వ్యక్తిని గుర్తు తెలియని వాహనం ఢీకొని మృతి చెందాడు. మంత్రాలయం ఎస్ఐ శివాంజల్ తెలిపిన వివరాల మేరకు... ముల్లా అబ్దుల్ బాషాకు మతిస్థిమితం లేదు. సోమవారం రాత్రి కల్లుదేవకుంట-చిలకలడోన రోడ్డుపై వెళ్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మంత్రాలయం పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. మృతుడికి భార్య మహబూబ్‌బీ, ముగ్గురు కుమారులు ఉన్నారు. కుమారుడు ముల్లజాఫర్ వలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

దొంగలకు దేహశుద్ధి

- పోలీసులకు అప్పగించిన గ్రామస్థులు

కోడుమూరు రూరల్, ఆగస్టు 19 (ఆంధ్రజ్యోతి): పొట్టేళ్ల దొంగతనానికి వచ్చిన దొంగలను గ్రామస్థులు పట్టుకొని దేహశుద్ధి చేశారు. ఈ ఘటన సోమవారం అర్ధరాత్రి మండలంలోని అల్లినగరం గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు.. గ్రామంలో రహదారి పక్కన నివాసం ఉంటున్న మేకల పెద్దఎర్రమల అనే వ్యక్తి మూడు పొట్టేళ్లను పెంచుతున్నాడు. సోమవారం రాత్రి కుటుంబ సభ్యులు భోజనం చేసి నిద్రపోయారు. అర్ధరాత్రి తర్వాత గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి ఎదుట కట్టి ఉంచిన పొట్టేళ్లలో ఒక దాన్ని వెంట తెచ్చిన ఆటోలో ఎక్కించారు. మరో రెండింటిని ఎక్కిస్తున్న క్రమంలో ఇంటి సమీపంలో ఓ వ్యక్తి గమనించి కేకలు వేశాడు. దీంతో దొంగలు మిగతా పొట్టేళ్లను అక్కడే వదిలేసి ఆటోలో అనుగొండ వైపు పారిపోయారు. దుండగులను గుర్తించిన ఆవ్యక్తి బాధితులను నిద్రలేపి బైక్‌లపై వెంబడించారు. అప్పటికే సమాచారం అందుకున్న అనుగొండ వాసులు ఆటోను పట్టుకున్నారు. బాధితులు వెళ్లి ఆటోతో పాటు దొంగలను అదుపులోకి తీసుకుని గ్రామానికి తీసుకువచ్చారు. తాళ్లతో బంధించి దేహశుద్ధి చేశారు. మంగళవారం ఉదయం పోలీసులకు అప్పజెప్పారు.



పట్టుబడిన దొంగలు

పింఛన్ తొలగించారని దివ్యాంగుడి ఆత్మహత్యాయత్నం

చాగలమర్రి, ఆగస్టు 19 (ఆంధ్రజ్యోతి): పింఛన్ తొలగించారంటూ ఓ దివ్యాంగుడు ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఈ ఘటన చాగలమర్రిలో మంగళవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు.. గ్రామంలోని కేరళ వైద్యశాల సమీపంలో దివ్యాంగుడైన గులంబాషా నివాసం ఉంటున్నాడు. నాలుగేళ్ల క్రితం పక్షవాతం రావడంతో దివ్యాంగుల పింఛన్ మంజూరైంది. ప్రతి నెల రూ.6వేలు తీసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఇటీవల జరిగిన పింఛన్‌ల విచారణలో తక్కువ శాతం ఉండటంతో అధికారులు నోటీసులు జారీ చేశారు. దీంతో మానసిక క్షోభకు గురైన గులాంబాషా పురుగుమందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం స్థానిక కేరళ వైద్యశాలకు తరలించారు. మెరుగైన వైద్యం కోసం నంద్యాల వైద్యశాలకు తీసుకెళ్లారు. విషయం తెలుసుకున్న ఎంపీడీవో రాజేంద్ర ప్రసాద్ కేరళ వైద్యశాలకు వెళ్లి అతడిని పరామర్శించారు. ఆయన మాట్లాడుతూ సదరం క్యాంపులో వికలత్వ శాతం 40 ఉండటంతో పింఛన్ తొలగించామన్నారు. దివ్యాంగ పింఛన్‌దారులకు తిరిగి పింఛన్ ఇచ్చేందుకు దరఖాస్తు చేసుకునేలా అవకాశం కల్పించిందని ఎంపీడీవో పేర్కొన్నారు.



గులాం బాషాను పరామర్శిస్తున్న ఎంపీడీవో రాజేంద్రప్రసాద్

అతి వేగానికి నిండు ప్రాణం బలి

- అంబులెన్స్‌ను ఢీకొట్టిన లారీ
- డ్రైవర్ దుర్మరణం
- నుజ్జునుజ్జు అయిన వాహనం
- పరారైన లారీ డ్రైవర్




విచారణ చేస్తున్న పోలీసులు, మృతుడు షేక్ హుసేన్(ఫైల్)

గోనెగండ్ల, ఆగస్టు 19(ఆంధ్రజ్యోతి): అతి వేగానికి ఓ నిండు ప్రాణం బలి అయ్యింది. అంబులెన్స్‌ను లారీ ఢీకొన్న ఘటనలో అంబులెన్స్ డ్రైవర్ దుర్మరణం చెందాడు. ఈఘటన గోనెగండ్ల గ్రామ శివారులో మంగళవారం ఉదయం చోటుచేసుకున్నట్లు సీఐ విజయభాస్కర్ తెలిపారు. వివరాలు.. ఎమ్మిగనూరు చెందిన షేక్ హుసేన్(31) 11 ఏళ్లుగా డ్రైవర్ పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. అతడికి భార్య హసీనా, తల్లిదండ్రులు ఉన్నారు. కొన్ని నెలలు క్రితం స్వంతంగా అంబులెన్స్‌ను కొని దానికి తానే డ్రైవర్‌గా ఉన్నాడు. ఎమ్మిగనూరులోని ప్రైవేట్ ఆసుపత్రుల నుంచి రోగులను రోజు కర్నూలు అసుపత్రికి తరలించే వాడు. మంగళవారం తెల్లవారుజామున మెడికవర్ ఆసుపత్రి నుంచి రోగిని కర్నూలు ఆసుపత్రికి తీసుకువెళ్లాడు. అక్కడ రోగిని చేర్పి తిరిగి ఎమ్మిగనూరుకు బయలు దేరాడు. ఉదయం 7గంటల సమయంలో గోనెగండ్ల దగ్గర ఉన్న భారత్ గ్యాస్ గోడౌన్ దగ్గరకు రాగానే ఎదురుగా మహారాష్ట్ర నుంచి ఉల్లిగడ్డల లోడ్‌తో కర్నూలుకు వెళ్తున్న లారీ(ఎంహెచ్ డీక్యూ 9693) ఎదురుగా వస్తున్న అంబులెన్స్‌ను అతివేగంగా వచ్చి ఢీకొన్నది. ఈ సంఘటనలో అంబులెన్స్ నుజ్జునుజ్జు అయింది. దీంతో అంబులెన్స్ డ్రైవర్ షేక్ హుసేన్‌కు తీవ్రగాయాలయ్యాయి. లారీ డ్రైవర్ అక్కడ నుంచి పారిపోయాడు. పరిసర ప్రాంతాల వారు గాయాల పాలైన హుసేన్‌ను ఎమ్మిగనూరు ప్రభుత్వాస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. లారీ డ్రైవర్ పరారీ ఉండటంతో లారీని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. మృతుడి బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

విద్యుత్ షార్ట్‌సర్క్యూట్.. దుకాణం దగ్ధం



దుకాణాన్ని పరిశీలిస్తున్న ఆర్ఐ బసవన్నగౌడ్

ఆలూరు, ఆగస్టు 19 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని మెయిన్ బజారులో ఉన్న తేజ టైలర్ షాపులో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో కుట్టుమిషన్లు, దుస్తులు దగ్ధమయ్యాయి. బాధితుడు రామకృష్ణ కథనం మేరకు.. మంగళవారం ఉదయం షాప తెరచి చూడగా మంటలు ఉండటంతో అగ్నిమాపక కేంద్రానికి సమాచారం ఇచ్చారు. సిబ్బంది వచ్చి మంటలను ఆర్పివేశారు. తనకు రూ.3 లక్షలకు పైగా ఆస్తినష్టం వచ్చిందని బాధితుడు రామకృష్ణ తెలిపాడు. ఆర్ఐ బసవన్నగౌడ్ పరిశీలించి, ప్రభుత్వానికి నివేదిక పంపుతామన్నారు.

ఆర్టీసీ బస్సుకు తప్పిన ప్రమాదం..!

- వెళ్తున్నప్పుడే ఊడిన బస్సు చక్రం
- డ్రైవర్ చాకచక్యంతో ప్రయాణికులు సురక్షితం



ఊడి పడిన బస్సు టైరు

ఆత్మకూరు, ఆగస్టు 19(ఆంధ్రజ్యోతి): ఆత్మకూరు ఆర్టీసీ డిపోకు చెందిన ఓ అద్దె బస్సుకు పెను ప్రమాదం తప్పింది. డ్రైవర్ చాకచక్యంగా వ్యవహరించడంతో ప్రయాణికులందరూ ఊపిరిపీల్చుకున్నారు. ఈ సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.. ఆత్మకూరు డిపోకు చెందిన పల్లెవెలుగు అద్దెబస్సు కర్నూలు నుంచి ఆత్మకూరుకు వస్తోంది. ఈ క్రమంలోనే పట్టణంలోని కేజీ రోడ్డు మీదుగా వెళ్తుండగా ఇందిరానగర్ వద్ద బస్సు ముందు భాగంలోని కుడి వైపు గల టైర్ ఒక్కసారిగా ఊడిపడి ఇరుసు రోడ్డును రాసుకుంటూ కొంతదూరం వెళ్లింది. అయితే డ్రైవర్ చాకచక్యంగా వ్యవహరించి బ్రేక్ వేయడంతో బస్సులో ప్రయాణిస్తున్న వారికి ఎలాంటి ప్రమాదమూ జగరలేదు. ఈ విషయమై ఆత్మకూరు ఆర్టీసీ డిపో మేనేజర్ వినయ్‌కుమార్‌ను ఆంధ్రజ్యోతి వివరణ కోరగా బస్సు చక్రం ఊడిన ఘటనలో ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగలేదన్నారు. ప్రమాదానికి గురైన అద్దెబస్సు సర్వీసులను తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు చెప్పారు. బస్సు కండీషన్ పూర్తిస్థాయిలో సక్రమంగా ఉంటేనే పునరుద్ధరిస్తామన్నారు. అదేవిధంగా అన్ని అద్దెబస్సుల యజమానులకు కూడా తగిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తామని వివరించారు.

వాహనం బోల్తా.. డ్రైవర్‌కు తీవ్ర గాయాలు

ఆత్మకూరు, ఆగస్టు 19(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని సంజీవనగర్ తండా సమీపంలో కర్నూలు-గుంటూరు జాతీయ రహదారిపై సోమ వారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో బల్గర్ వాహనం బోల్తా పడింది. ఈ ప్రమాదంలో డ్రైవర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి... గడివేముల మండలంలోని జిందాల్ సిమెంట్ ఫ్యాక్టరీ నుంచి సుమారు 30 టన్నుల సిమెంట్‌ను ఆత్మకూరు మీదుగా విజయవాడకు బల్గర్ వాహనం ద్వారా తరలిస్తున్నారు. సంజీవ నగర్ తండా సమీపంలో వాహనం కేజీ రోడ్డుపై వెళ్తుండగా రోడ్డు పక్కన ఉన్న మట్టి వర్షాల వల్ల కుంగిపోవడంతో వాహనం బోల్తా పడింది. ఈ ప్రమాదంలో డ్రైవర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న వాహన యజమాని మంగళవారం సంఘటనా స్థలానికి మరో బల్గర్ వాహనాన్ని తెప్పించి బోల్తా పడిన వాహనం నుంచి సిమెంట్‌ను మరో వాహనంలోకి లోడ్ చేయించే చర్యలు చేపట్టారు.



సంజీవనగర్ తండా పక్కన బోల్తా పడిన వాహనం

బుక్‌కీపర్ చేతివాటం

- రూ. పది లక్షలు స్వాహా
- ఆందోళనలో పొదుపు మహిళలు



కోవెలకుంట్లలోని వెలుగు కార్యాలయం



కోవెలకుంట్ల, ఆగస్టు 19 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఓ గ్రామానికి చెందిన వెలుగు బుక్‌కీపర్ పొదుపు మహిళల రుణాల రికవరీ సొమ్మును బ్యాంకుకు చెల్లించకుండా చేతివాటం ప్రదర్శించాడు. ఏకంగా పదిలక్షల స్వాహాచేసి గ్రామం నుంచి ఉడాయించాడు. తెలుసుకున్న వెలుగు అధికారులు బుక్‌కీపరుపై నేటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై పొదుపు మహిళలు ఆందోళన చెందుతున్నారు. పొదుపు మహిళల నుంచి స్త్రీనిధికి సంబంధించి రుణాలను బుక్‌కీపరు నెలనెలా వసూలు చేశారు. బ్యాంకుకు చెల్లించకుండా చేతివాటం ప్రదర్శించి సుమారు 10లక్షల రూపాయలు బుక్కేశారని పొదుపు మహిళలు ఆరోపిస్తున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడిచినా ఉడాయించిన బుక్‌కీపర్ నుంచి డబ్బులు వసూలు చేయించి బ్యాంకుకు కట్టించి తమకు న్యాయం చేస్తారని పొదుపు మహిళలు ఆశగా ఎదురు చూస్తున్నారు. ఈవిషయంపై వెలుగు సీసీ ఏపీఎం శేఖర్‌ను 'ఆంధ్రజ్యోతి' వివరణ కోరగా, బుక్ కీపరు చేతివాటం ప్రదర్శించి డబ్బులు నొక్కేసిన మాట వాస్తవమేనని తెలిపారు. అయితే ఇది రెండేళ్లక్రితం జరిగిందన్నారు. అప్పట్లో తాను ఇక్కడ లేనని చెప్పారు. ఈ విషయంపై ఉన్నతాధికారులకు తెలిపి అతడిపై చర్యలు తీసుకుంటా మని ఆయన సమాధానమిచ్చారు.

క్షయ వ్యాధిపై అవగాహన పెంచుకోవాలి



పోషకాహార కిట్లను పంపిణీ చేస్తున్న జీజీహెచ్ సూపరింటెండెంట్, డీఎంహెచ్‌వో

కర్నూలు హాస్పిటల్, ఆగస్టు 19(ఆంధ్రజ్యోతి): క్షయ వ్యాధిపై ప్రజలు అవగాహన పెంచుకోవాలని కర్నూలు డీఎంహెచ్‌వో డాక్టర్ పి.శాంతికళ అన్నారు. క్యూబ్ రూట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా 100 మంది టీబీ బాధితులకు పోషకాహార పంపిణీ కార్యక్రమాన్ని కర్నూలు జీజీహెచ్ సూపరింటెండెంట్ కె.వెంకటేశ్వర్లు, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డా.సాయిసుధీర్, డిస్ట్రిక్ట్ టీబీ ఆఫీసర్ డా.ఎల్.భాస్కర్ ఫౌండేషన్ సీనియర్ ఎగ్జిక్యూటీవ్ కే.రాంబాబు సీనియర్ ఇంజనీర్ ఎం.దినేష్ రెడ్డి ప్రారంభించారు. డీఎంహెచ్‌వో మాట్లాడుతూ జిల్లాను క్షయ రహితంగా రూపొందించమే లక్ష్యంగా కృషి చేయాలన్నారు. డీఎస్ఎంవో డా. మల్లికార్జున రెడ్డి, డా.మనోహర్ రెడ్డి, టీబీ సిబ్బంది పాల్గొన్నారు.

రెవెన్యూ ఉద్యోగులకు మెమోలు

కర్నూలు న్యూసిటీ, ఆగస్టు 19(ఆంధ్రజ్యోతి): విధుల్లో నిర్లక్ష్యం వహించిన ముగ్గురు రెవెన్యూ ఉద్యోగులకు కమిషనర్ పి.విశ్వనాథ్ మెమోలు జారీ చేశారు. ఈ ఏడాది ఏప్రిల్‌లో నిర్వహించిన స్టాండింగ్ కమిటీ సమావేశంలో ఖాళీగా ఉన్న, పెండింగ్‌లో ఉన్న మున్సిపల్ షాపు లు, జొహరాపురం వద్ద ఉన్న షటిల్ కోర్టు, ఇండోర్ స్టేడియం తదితర వాటికి వేలాలు నిర్వహించాలని సమావేశంలో నిర్ణయించారు. దీని ద్వారా రెవెన్యూ విభాగానికి ఆదాయం సమకూరుతుందని అధికారులు భావించారు. రెవెన్యూ సమీక్షా సమావేశంలో కమిషనర్ వేలాలు నిర్వహిం చాలని ఆదేశించారు. అయితే ఉద్యోగులు స్పందించలేదు. దీంతో ఈ విభాగంలో పనిచేస్తున్న రెవెన్యూ అధికారి కేఎండీ జునైద్, ఇన్‌చార్జి సూపరింటెండెంట్ అబ్దుల్‌వాజిద్, సీనియర్ అసిస్టెంట్ టి.సోహేల్ అహ్మద్‌లకు మెమోలు జారీ చేశారు. రెండు రోజుల్లో వేలాలకు సంబంధించి తగిన నిర్ణయం తీసుకోవాలని మెమోలో పేర్కొన్నారు. మెమోపై మూడు రోజుల్లో వివరణ ఇవ్వాలన్నారు.

సమస్యలను పరిష్కరించండి: కమిషనర్

కర్నూలు న్యూసిటీ, ఆగస్టు 19(ఆంధ్రజ్యోతి): నగరంలో నెలకొన్న పారిశుధ్య తదితర సమస్యలను పరిష్కరించాలని నగర పాలక కమిషనర్ పి.విశ్వనాథ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన 37వ వార్డు శాంతినగర్ ప్రాంతాన్ని ఆయన పరిశీలించారు. రోడ్లపై వర్షపు నీరు నిల్వ ఉండకుండా ఆక్రమణలు తొలగించి కాలువలు నిర్మించాలన్నారు. నందికొట్కూరు రహదారిలో రోడ్డు విస్తరణ పనులను కమిషనర్ పరిశీలించారు. ఆయన వెంట సిటీ ప్లానర్ ప్రదీప్‌కుమార్, ఎంఈ మనోహర్‌రెడ్డి, డీఈఈ కృష్ణలత, టౌన్ ప్లానింగ్ సూపర్‌వైజర్ అంజాద్ బాషా ఉన్నారు.

టీడీపీతోనే కార్యకర్తలకు న్యాయం

గూడూరు, ఆగస్టు 19(ఆంధ్రజ్యోతి): తెలుగుదేశం పార్టీతోనే కార్యక ర్తలకు న్యాయం జరుగుతుందని టీడీపీ నాయకుడు చిన్న మద్దిలేటి అన్నారు. మంగళవారం కర్నూలులోని పార్టీ కార్యాలయంలో ఏపీ ఎస్సీ కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ ఆకెపోగు ప్రభాకర్‌ను కె.నాగలాపురం టీడీపీ నాయకుడు సి చిన్న మద్దిలేటి, గోపాల్, శ్రీరాములు, రంగడు, శ్రీనివాసులు, మద్దిలేటి, పుల్లయ్యలు కలిసి పూలమాలలతో సన్మానించారు.

వసతి గృహం తనిఖీ

ఓర్వకల్లు, ఆగస్టు 19(ఆంధ్రజ్యోతి): ఓర్వకల్లులోని ఎస్సీ బాలుర వసతి గృహాన్ని కర్నూలు ఆర్డీవో సందీప్ కుమార్ మంగళవారం తనిఖీ చేశారు. వసతి గృహంలో విద్యార్థులకు అందిస్తున్న భోజనంపై ఆయన ఆరా తీశారు. భోజనం నాణ్యంగా లేదని, వసతులు కూడా లేవని ఆర్డీవోకు విద్యార్థులు వివరించారు. అనంతరం గదులను స్టాక్ రూమ్‌ను, వాటర్ ప్లాంట్ రిజిస్టర్లను ఆయన పరిశీలించారు. నివేదికలను జిల్లా అధికారులకు పంపుతున్నట్లు తెలిపారు. ఆయన వెంట తహసీల్దార్ విద్యాసాగర్, వైద్యాధికారి రేఖ, ఎంఈవో ఓంకార్ యాదవ్, ఏఎన్ఎం మహేశ్వరమ్మ, వీఆర్వో స్వామన్న, వార్డెన్ సుంకన్న ఉన్నారు.

వార్డెన్‌పై చర్యలు తీసుకోవాలి



సోషల్ వెల్ఫేర్ డీడీకి సమస్య విన్నవిస్తున్న నాయకులు

కర్నూలు ఎడ్యుకేషన్, ఆగస్టు 19(ఆంధ్రజ్యోతి): ఓర్వకల్లులోని ఎస్సీ బాలుర వసతి గృహంలో ఫుడ్ పాయిజన్ జరిగిన సంఘటనపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి, వార్డెన్‌పై చర్యలు తీసుకోవాలని జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకురాలు రాధికకు విద్యార్థి సంఘాల జేఏసీ నాయకులు మంగళవారం కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్డెన్ మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం పెట్టడం లేదని, సరిగ్గా విధులకు హాజరు కావడం లేదన్నారు. కార్యక్రమలో మాల విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేశ్, బీసీ, ఎస్సీ ఎస్టీ, మైనార్టీ విద్యార్థి సమైక్య పి.రాజ్‌కుమార్, రాయలసీమ విద్యార్థి పెడరేషన్ నాయకులు రవీం ద్రనాథ్, పీడీఎస్‌యూ నాయకుడు మహేంద్ర, ఏపీఎస్ఎఫ్ విద్యార్థిసంఘం నాయకుడు సురేంద్ర, యూఎస్ఎఫ్ఐ నాయకుడు ఉదయ్, అయ్యన్న, శరత్, నాని పాల్గొన్నారు.

సమగ్ర విచారణ జరిపించాలి: ఓర్వకల్లు ఎస్సీ బాలుర వసతి గృహంలో ఫుడ్ పాయిజన్ జరిగిన సంఘటనపై సమగ్ర విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. హాస్టల్‌కు రెగ్యు లర్ వార్డెన్‌ను నియమించాలని కోరారు. ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్ష, కార్యద ర్శులు నవీన్, అశోక్, శ్రీకాంత్, వినోద్ పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో ముందుకు

● ఏపీబీఎస్ఎస్ఎస్ అధ్యక్షుడు కోనూరు సతీష్ శర్మ ● రాష్ట్రస్థాయి బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య సమావేశం



మాట్లాడుతున్న ఏపీబీఎస్ఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కోనూరు సతీష్ శర్మ

కర్నూలు కల్చరల్, ఆగస్టు 19 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని నిరుపేద బ్రాహ్మణుల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో ముందడుగు వేద్దామని ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య (ఏపీబీఎస్ఎస్ఎస్) రాష్ట్ర అధ్యక్షుడు కోనూరు సతీష్ శర్మ పిలుపునిచ్చారు. మంగళవారం నగరంలోని పెద్దమార్కెట్ సమీపంలోగల లక్ష్మీనరసింహ స్వామి కల్యాణ మంటపంలో ఏపీబీఎస్ఎస్ఎస్ రాష్ట్ర సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ముందుగా కేంద్ర గ్రంథాలయంలో స్వాతంత్ర్య సమరయోధుడు గాడిచర్ల హరిసర్వోత్తమరావు విగ్రహానికి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో పలు తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ సందర్భంగా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు కోనూరు సతీష్‌శర్మ మాట్లాడుతూ రాష్ట్రంలో బ్రాహ్మణుల పురోభివృద్ధికి సీఎం చంద్రబాబు నాయుడు అనేక పథకాలు అమలు చేస్తున్నారని, వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హెచ్‌కే మనోహర్‌రావు మాటాడుతూ విమర్శలను పక్కన పెట్టి, బ్రాహ్మణులంతా కలిసికట్టుగా ముందుకు పోవాలని సూచించారు. ఈ సందర్భంగా యువజన విభాగం అధ్యక్షుడిగా కరణం నవీన్‌కుమార్, సంయుక్త కార్యదర్శిగా మందా రవిని ఎన్నుకున్నారు. అనంతరం పలువురికి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి పులిపాక ప్రసాద్, జాబ్‌మేళా కన్వీనర్ అయ్యప్ప శర్మ, మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గాయిత్రి, జిల్లా ప్రతినిధులు కేసీ కల్కూర, హెచ్‌కే రాజశేఖర్ రావు, కళ్లే చంద్రశేఖరశర్మ తదితరులు పాల్గొన్నారు.

చరిత్రకు సాక్ష్యాలు ఫొటోలు

● సమాచార శాఖ డీడీ జయమ్మ



సత్కారం అందుకున్న ఫొటో గ్రాపర్లతో సమాచార శాఖ డీడీ జయమ్మ

కర్నూలు కల్చరల్, ఆగస్టు 19(ఆంధ్రజ్యోతి): చరిత్రకు సజీవ సాక్ష్యాలుగా నిలిచేవే ఫొటోలు అని సమాచార, పౌర సంబంధాల శాఖ డిప్యూటీ డైరెక్టర్ జయమ్మ అన్నారు. మంగళవారం నగరంలోని పెద్ద పార్కు రోడ్డులో గల ఎస్టీయూ భవన్‌లో ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జయమ్మ హాజరయ్యారు. తొలుత ఫొటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగురే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో జయమ్మ మా ట్లాడుతూ ఫొటోగ్రఫీ రంగంలో ప్రపంచ వ్యాప్తంగా అనేక విప్లవాత్మక మార్పులు వచ్చాయన్నారు. సమాజంలో ఫొటో జర్నలిస్టుల పాత్ర నిరుపమానమన్నారు. అనంతరం సీనియర్ ఫొటో జర్నలిస్టులను, యూనియన్ నాయకులకు సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోరంట్ల కొండప్ప, ఐజేయూ సభ్యుడు కె.నాగరాజు, ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు ఈఎన్ రాజు, నాయ కులు శ్రీనివాసగౌడ్, అంజి, శివరాజ్‌కుమార్, అవినాష్ శెట్టి, ఫొటోగ్రాఫర్లు ఎస్ఎండీ రఫీ, సుధాకర్, ఆంజనేయులు, మోహన్‌బాబు, శివయ్యశెట్టి, బీవీ రెడ్డి, చంద్ర వంశీ, శేషగిరి తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక : ఏపీయూడబ్ల్యూజేకు అనుబంధంగా ఉన్న ఆంధ్రప్రదేశ్ ప్రెస్ ఫొటో జర్నలిస్ట్స్ అసోసియేషన్ జిల్లా నూతన కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా సభ్యులు ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా నాయకల్లు సుధాకర్, ఉపాధ్యక్షుడిగా ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శిగా మోహన్‌బాబు, సహాయ కార్యదర్శిగా శివయ్యశెట్టి, కోశాధికారిగా ఎస్ఎండీ రఫీ, సభ్యులుగా బీవీరెడ్డి, ఎండీ రఫీ, చంద్రవంశీ, శేషగిరిని ఎన్నుకున్నారు.

●ఫొటో జర్నలిస్టుల అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు వడ్డె శ్రీనివాసులు ఆధ్వర్యంలో మంగళవారం డీపీఆర్వో కార్యాలయంలో ఫొటోగ్రఫీ డే నిర్వహించారు. కార్యక్రమానికి సమాచార శాఖ డీడీ జయమ్మ ముఖ్యఅతిథిగా హాజరై లూయిస్ డాగురే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఉపాధి అవకాశాలు మెరుగుపర్చుకోవాలి: డీఎస్పీ

కర్నూలు కల్చరల్: ఆధునిక కాలంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా ఫొటో, వీడియోగ్రాఫర్లు ఉపాధి అవకాశాలు మెరుగుపర్చుకోవాలని ఏపీఎస్పీ డీఎస్పీ మహబూబ్ బాషా అన్నారు. మంగళవారం ఫొటోగ్రఫీ దినోత్సవం కల్లూరు ఫొటో, వీడియోగ్రాఫర్ల అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్‌కే బాషా అధ్యక్షతన నిర్వహించారు. కల్లూరులోని ఆదిత్య పాఠశాల్లో ఏర్పాటు చేసిన ఈ వేడుకలకు అతిథులుగా ఏపీఎస్పీ డీఎస్పీ మహబూబ్ బాషా, కేవీఆర్ విద్యాసంస్థల అధినేత కె.శ్రీనివాసరెడ్డి, ఆదిత్య పాఠశాల కరస్పాండెంట్ బి. వాసుదేవయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కేజీ గంగాధరరెడ్డి హాజరయ్యారు. తొలుత వారు ఫొటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగురే చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళి అర్పించారు.

భూసేకరణ ప్రారంభించాలి: జేసీ



అధికారులతో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ నవ్య

కల్లూరు, ఆగస్టు 19(ఆంధ్రజ్యోతి): నంద్యాల చెక్‌పోస్ట్ నుంచి నందికొట్కూరు రోడ్డు విస్తరణకు భూసేకరణ ప్రారంభించాలని జాయింట్ కలెక్టర్ బి.నవ్య సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత, నగరపాలక సంస్థ కమిషనర్ విశ్వనాథ్‌తో కలిసి జాయింట్ కలెక్టర్ భూసేకరణ ప్రాంతాన్ని పరిశీలించారు. జేసీ మాట్లాడుతూ రోడ్డు పనులకు మార్కింగ్ వేసిన అనంతరం బాధితుల నుంచి ఎండార్స్‌మెంట్ తీసుకుని పనులు మొదలు పెట్టాలన్నారు. ఆమె వెంట ఆర్డీవో సందీప్‌కుమార్, సిటీ ప్లానర్ ప్రదీప్‌కుమార్, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్‌బాషా, కల్లూరు తహసీల్దారు కె.ఆంజనేయులు ఉన్నారు.

యూరియా కొరత లేకుండా చర్యలు

కల్లూరు, ఆగస్టు 19(ఆంధ్రజ్యోతి): జిల్లాలో రైతులకు యూరియా కొరత రాకుండా వ్యవసాయశాఖ అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ బి.నవ్య ఆదేశించారు. మంగళవారం కల్లూరు మండలం ఎ.గోకులపాడు, కె.మార్కాపురం గ్రామాల్లోని రైతు సేవా కేంద్రాలను జేసీ తనిఖీ చేశారు. రైతు సేవా కేంద్రాల్లో యూరియా పంపిణీ గురించి రైతు లను అడిగి ఆమె తెలుసుకున్నారు. రైతులు అవసరం ఉన్న మేరకే యూరి యా వాడాలని, ప్రత్యామ్నాయంగా నానో యూరియాను వాడాలని వాటి ప్రయోజనాలపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమం కర్నూ లు సహాయ వ్యవసాయాధికారి సాలురెడ్డి, కల్లూరు ఏవో విష్ణువర్ధనరెడ్డి, రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణపై సమీక్ష

కర్నూలు కలెక్టరేట్, ఆగస్టు 19(ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదాలు జరగకుండా నివారణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ రంజిత్ బాషా అధికారు లను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో డిస్ట్రిక్ట్ రోడ్ సేఫ్టీ కమిటీ సమీక్ష సమావేశం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. కలెక్టర్ మాట్లాడుతూ ఎల్లమ్మ దేవాలయం దగ్గర జరుగుతున్న అప్రోచ్ రోడ్డు పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. పెద్దపాడు నుంచి హైదరాబాదు ఎన్‌హెచ్‌కు లింక్ చేస్తూ ఔటర్ రింగ్ రోడ్డు ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపా దనలను జనరల్ బాడీ సమావేశంలో ఆమోదం తీసుకుని ప్రభు త్వానికి పంపాలని కమిషనర్‌ను ఆదేశించారు. ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ ఆలూరు నుంచి కోడుమూరు రోడ్డులో పెద్ద గుంతలు ఉన్నాయని, వాటిని పూడ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఆర్‌అండ్‌బీ ఎస్ఈ మహేశ్వరరెడ్డి, కమిషనర్ విశ్వనాథ్ పాల్గొన్నారు.

బస్టాండ్‌ను పరిశీలించిన ఆర్ఎం



ప్రయాణికులతో మాట్లాడుతున్న ఆర్టీసీ ఆర్ఎం శ్రీనివాసులు

కోడుమూరు, ఆగస్టు 19(ఆంధ్రజ్యోతి): కోడుమూరు కొత్తబస్టాండ్ పరిసర ప్రాంతాలను ఆర్టీసీ రీజినల్ మేనేజర్ తెలుగు శ్రీనివాసులు మంగళవారం పరిశీలించారు. ఉచిత బస్సు ప్రయాణంపై స్పందన ఎలా ఉందనపై మహిళా ప్రయాణికులను అడిగి తెలుసుకొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు ఉచిత బస్సు ప్రయాణంపై మహిళలు హర్షం వ్యక్తం చేశారు. బస్టాండ్‌లో ఫ్యాన్లు, తాగునీటి సౌకర్యం కల్పించాలని, మరుగుదొడ్లు, మురికి కాల్వలు శుభ్రంగా ఉంచే విధంగా తగు చర్యలు చేపట్టాలని ప్రయాణికులు ఆర్ఎం దృష్టికి తీసుకొచ్చారు. ఆయన స్పందించి ప్రయాణికుల సౌకర్యం బస్టాండ్‌లో మౌళిక సదుపాలు కల్పిస్తామని చెప్పారు. అంతేకాకుండా బస్టాండ్‌పై కప్పు పెచ్చులు ఊడే ప్రమాదం ఉందని వాటికి కూడా మరమ్మత్తులు చేయిస్తా మని తెలిపారు. ఎమ్మిగనూరు డిపో మేనేజర్ మద్దిలేటి నాయుడు ఉన్నారు.

రంగనాథస్వామికి టీడీపీ మండల కన్వీనర్ పూజలు



టీడీపీ మండల కన్వీనర్ గోవిందరెడ్డిని సన్మానిస్తున్న అర్చకులు

ఓర్వకల్లు, ఆగస్టు 19(ఆంధ్రజ్యోతి): జిల్లాలోని మద్దికెర మండలం పెరవలి గ్రామంలో వెలసిన రంగనాథ స్వామి ఆలయంలో మంగళవారం ఓర్వకల్లు టీడీపీ మండల కన్వీనర్ గోవిందరెడ్డి స్వామివారికి పూజలు చేశారు. ఆలయ అర్చకులు ఆయనకు ఘనంగా సన్మానించారు. ఆయన వెంట టీడీపీ నాయకులు అబ్దుల్లా, కురువ నాగరాజు ఉన్నారు

శ్రీకృష్ణుడి అవతారం మహోన్నతమైంది

ఓర్వకల్లు, ఆగస్టు 19(ఆంధ్రజ్యోతి): శ్రీకృషుడి అవతారం మహోన్నతమైందని ఉత్సవ కమిటీ నిర్వాహకుడు, కల్లూరు కమిటీ అధ్యక్షుడు ఈశ్వరయ్య అన్నారు. మంగళవారం మండలంలోని హుశేనాపురం గ్రామంలో శ్రీకృష్ణుడి ఉత్సవ విగ్రహాలను ఊరేగించారు. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి కాయకర్పూరాలు సమర్పించారు. అనంతరం ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు.

సస్యరక్షణ చర్యలు చేపట్టండి: శాస్త్రవేత్తలు

ఓర్వకల్లు, ఆగస్టు 19 (ఆంధ్రజ్యోతి): అధిక వర్షాలతో పత్తి పంటపై సస్యరక్షణ చర్యలు చేపట్టాలని ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్తలు డాక్టర్లు సుజాతమ్మ, రవికిషోర్ సూచించారు. మంగళవారం మండలంలోని శకునాల, బ్రాహ్మణపల్లె గ్రామాల్లో ఏవో మధుమతి ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమా వేశంలో వారు మాట్లాడుతూ వ్యవసాయ అధికారుల సలహాలు తీసుకుని పురుగు నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

పత్తిలో కాయకుళ్లు నివారించండి: ఏవో

కోడుమూరు రూరల్, ఆగస్టు 19(ఆంధ్రజ్యోతి): అధిక వర్షాలతో పత్తి పంటలో కాయకుళ్ల ఏర్పడే ప్రమాదం ఉందని నివారణ చర్యలు తీసుకోవాలని వ్యవసాయాధికారి రవిప్రకాష్‌గౌడ్ తెలిపారు. మండలంలోని ముడు మలగుర్తిలో మంగళవారం పొలం పిలుస్తోందిలో భాగంగా పత్తి పంటలు పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు చేశారు. కాయ కుళ్ల తెగులు రాకుండా కాపర్ ఆక్సీ క్లోరైడ్ లీటరు నీటికి 3గ్రాముల చొప్పున కలిపి పిచికారి చేయాలన్నారు. పంటలో వర్షపునీరు నిల్వలేకుండా బయ టకు పంపాలన్నారు. పత్తి ఆకులు ఎరుపు రంగులో ఉంటే ఎకరానికి బోరాన్ 200 గ్రాములు, మెగ్నీషియం ఒక కేజీ చొప్పున పిచికారి చేయాలని సూచించారు.

మత్తుపదార్థాలకు బానిస కావొద్దు: ఉపకులపతి



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఉపకులపతి తదితరులు

కర్నూలు అర్బన్, ఆగస్టు 19(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు మత్తుపదార్థాలకు బానిసలై తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని డాక్టర్ అబ్దుల్ హక్ ఊర్దూ వర్సిటీ ఉపకుల పతి పీఎస్ షావలి ఖాన్ సూచించారు. మంగళవారం డాక్టర్ అబ్దుల్ హక్ ఊర్దు యూనివర్సిటీలో నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో డ్రగ్స్ వద్దు అనే పోస్టర్‌ను రిజిస్ట్రార్ వి.లోక్‌నాథ్, రాష్ట్ర హజ్ కమిటీ సభ్యుడు సూరి మన్సూర్ ఆలీఖాన్‌తో కలిసి విడుదల చేశారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ఎస్. మహబూబ్ బాషా, ఎన్ఎస్ఎస్ అధికారులు పాల్ కృపాకర్, ఎస్ఎస్ మొయినుద్దీన్ హుస్సేన్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలతో ప్రమాదకరం

కర్నూలు హాస్పిటల్: మాదక ద్రవ్యాలతో ప్రమాదకరమని జిల్లా బాలల పరిరక్షణ అధికారి (డీసీపీవో) టి.శారద హెచ్చరించారు. జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో మంగళవారం కల్లూరు జడ్పీహెచ్‌ఎస్‌లో మాదకద్రవ్యాలపై అవగాహన సదస్సు జరిగింది. డీసీపీవో మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వినియోగంతో ఆరోగ్యంతోపాటు తమ ఉజ్వల భవిష్యత్తును కూడా కోల్పోతారని హెచ్చరించారు.

ఆర్టీసీ బస్సుల సంఖ్య పెంచాలి : ఐద్వా

కర్నూలు రూరల్, ఆగస్టు 19(ఆంధ్రజ్యోతి): ఏపీలో రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల సంఖ్య పెంచాలని అఖిల భారత మహిళ సంఘం(ఐద్వా) జిల్లా అధ్యక్షురాలు అరుణ, కార్యదర్శి అలివేలు ఉపాధ్యక్షురాలు సుజాత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం కర్నూలు కొత్తబస్టాండ్‌లో ఐద్వా నాయకులు పర్యటించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఉచిత బస్సు ప్రయాణం కంటే ముందుగా రాష్ట్రంలో అదనపు బస్సుల కొరత తీర్చాలని డిమాండ్ చేశారు. ఆత్మకూరు, ఆదోని, ఆలూరు వంటి దూర ప్రాంతాలకు ప్రయాణం చేయాలంటే ఒకటి, రెండు బస్సులు మారాల్సి వస్తోందన్నారు.

సూపర్ సిక్స్ పథకాల విజయవంతంపై హర్షం

కర్నూలు లీగల్, ఆగస్టు 19(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో సూపర్ సిక్స్ పథకాల విజయవంతంపై జిల్లా టీడీపీ లీగల్ సెల్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం స్థానిక బార్ అసోసియేషన్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలొ టీడీపీ లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి జి.నాగముని మాట్లాడారు. సీఎం చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ రాష్ట్రానికి సూపర్ సిక్స్ అనే హామీలు ఎన్నికల ముందు ఇచ్చి వాటిని అమలు చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. కర్నూలు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు హరినాథ్ చౌదరి, న్యాయవాదులు మోహన్‌బాబు, మద్దేష్, బడే సాహెబ్ పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: తహసీల్దార్

సి.బెళగల్, ఆగస్టు 19(ఆంధ్రజ్యోతి): తుంగభద్రనది తీర గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ వెంకటలక్ష్మి తెలిపారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ మండలంలోని తిమ్మనదొడ్డి, సంగాల, గుండ్రేవుల, కొండాపురం, పల్దొడ్డి, ముడుమాల, ఈర్లదిన్నె, శింగవరం, కొత్తకోట గ్రామాల్లోని రైతులు వ్యవసాయ మోటార్లను సురక్షితమైన ప్రాం తాలకు తెచ్చి పెట్టుకోవాలన్నారు. అలాగే చేపల వేటగాళ్లు నదిలోకి దిగ రాదని తెలిపారు. గ్రామాల్లోని వీఆర్వోలు ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు.

రాహుల్‌గాంధీ క్షమాపణ చెప్పాలి: బీజేపీ

కర్నూలు ఎడ్యుకేషన్, ఆగస్టు 19(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్‌గాంధీ తన వైఫల్యాన్ని కప్పి పుచ్చుకోవడానికి రాజ్యాంగ వ్యవస్థలపై బురద జల్లుతున్నారని, రాజ్యాంగ సంస్థలకు ఆయన క్షమాపణ చెప్పాలని బీజేపీ రాష్ట్ర నాయకులు పీటీ సాయిప్రదీప్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక బుధవారపేట కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఎన్నికల కమిషన్‌పై చేసిన ఆరోపణలకు అధికారికంగా ఫిర్యాదులు ఇవ్వమంటే ఇవ్వకుండా పారిపోవడం ఎంత వరకు సమంజసమన్నారు.

ఆర్పీఎస్ పార్టీ అధినేతకు నోటీసు

కల్లూరు, ఆగస్టు 19(ఆంధ్రజ్యోతి): ఎన్నికల కమిషన్, కలెక్టర్ ఉత్తర్వుల మేరకు రాయలసీమ పరిరక్షణ సమితి(ఆర్పీఎస్) పార్టీ అధినేత వేముల సుధాకర్‌కు నోటీసులు అందించినట్లు కల్లూరు సహాయ రిటర్నింగ్ అధికారి, తహసీల్దారు కె. ఆంజనేయులు తెలిపారు. ఆర్పీఎస్ పార్టీ గత ఆరేళ్లుగా క్రియాశీలకంగా ఎన్నికల్లో పోటీలో లేదని ఆయన సూచించారు. ఆ విషయాన్ని ధృవీకరిస్తూ 138-పాణ్యం నియోజకవర్గం కల్లూరు డోర్ నెంబరు 70-125-బి-71 ఇంటిలో పార్టీ అధినేత వేముల సుధాకర్‌కు నోటీసు అందజేశామని తెలిపారు. అదేవిధంగా కల్లూరు ఎంపీడీఓ, ఎమ్మార్వో కార్యాలయాల్లో నోటీసు బోర్డుల్లోను పబ్లిష్ చేశామని ఆర్వో తెలిపారు.

డ్రంకెన్ డ్రైవ్‌లో 16 మందికి జరిమానా

కర్నూలు క్రైం, ఆగస్టు 19(ఆంధ్రజ్యోతి): ట్రాఫిక్ సీఐ మన్సూరుద్దీన్ ఆధ్వర్యంలో నగరంలో పోలీసులు డ్రంకెన్ డ్రైవ్ నిర్వహించారు. ఈ తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన 16 మందిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరచగా.. ఒక్కొక్కరికి రూ.10వేలు జరిమానా విధించిందని సీఐ మన్సూరుద్దీన్ మంగళవారం తెలిపారు.

చంద్రబాబును కలిసిన ఆకెపోగు ప్రభాకర్



చంద్రబాబుతో ఆకెపోగు ప్రభాకర్

కర్నూలు అర్బన్, ఆగస్టు 19(ఆంధ్రజ్యోతి): ఉండవల్లిలోని సీఎం నివాసంలో మంగళవారం చంద్రబాబును ఎస్సీ కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్‌గా ఎంపికైన ఆకెపోగు ప్రభాకర్ కలిశారు. ఆయనకు బొకే అందించి, శాలువతో సత్కరించారు. అకింత భావంతో పార్టీకి సేవలు చేసిన వారందరికీ పదవులు వస్తాయని ఆకెపోగు తెలిపారు.

పింఛన్ తొలగించడం అన్యాయం: సీపీఐ

కర్నూలు న్యూసిటీ, ఆగస్టు 19(ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అర్హులైన దివ్యాంగుల పింఛన్ తొలగించడం అన్యాయమని సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య అన్నారు. మంగళవారం సీఆర్ భవన్‌లో జిల్లా సహాయ కార్యదర్శులు ఎస్.మునెప్ప, ఎన్.లెనిన్‌బాబులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చాలా గ్రామాల్లో అన్ని అరతలు ఉన్న దివ్యాంగులకు రీ వెరిఫికేషన్ పేరుతో పింఛన్ తొలగిస్తున్నారని అన్నారు.

ఓర్వకల్లు: దివ్యాంగులకు తొలగించిన పింఛన్లను పునరుద్ధరించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి నాగన్న కోరారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. అనంతరం పరిపాలనాధికారి వెంకట్రామయ్యకు వినతి పత్రం సమర్పించారు.

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

కర్నూలు కలెక్టరేట్, ఆగస్టు 19(ఆంధ్రజ్యోతి): ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని మంగళవారం ప్రభుత్వ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మల్లయ్య, రవికుమార్ కలెక్టర్ రంజిత్‌బాషాకు వినతి పత్రం అందజేశారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులందరికీ హెచ్‌ఆర్‌పి, ఉద్యోగ భద్రత, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సర్వీసు రూల్స్ కారుణ్య నియామకాలు పదోన్నతులు కల్పించాలని కోరారు.

నందమూరి పద్మజ మృతికి సంతాపం

కర్నూలు అర్బన్, ఆగస్టు 19(ఆంధ్రజ్యోతి): నందమూరి పద్మజ మృతికి ఎంపీ బస్తిపాటి నాగరాజు మంగళవారం ఓ ప్రకటనలో సంతాపం తెలిపారు. ఎన్టీ రామారావు కుమారుడు జయకృష్ణ సతీమణి, మాజీ మంత్రి దగ్గు పాటి వెంకటేశ్వరరావు సోదరి పద్మజ కావడంతో ఇరు కుటుంబాల్లో విషాదం నెలకొందని, ఆ కుటుంబాలకు సానుభూతి తెలియజేశారు.

సామ్రాజ్యవాద విధానాలను అవలంభిస్తున్న ట్రంప్

కర్నూలు న్యూసిటీ, ఆగస్టు 19(ఆంధ్రజ్యోతి): అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సామ్రాజ్యవాద విధానాలను అవలంభిస్తున్నారని ఏపీ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కే.జగన్నాథం అన్నారు. ట్రంప్ భారత వ్యవసాయ ఉత్పత్తులపై విధిస్తున్న సుంకాలకు వ్యతిరేకంగా మంగళవారం కలెక్టరేట్ ఎదుట రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా చేశారు. జగన్నాథం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమెరికాతో చేసుకున్న ఒప్పందం విదేశీ విధానాల వల్ల భారతదేశం ఆర్థిక వ్యవస్థ పతనమవుతుందన్నారు.



ఆస్పరి-ఆదోని ప్రధాన రహదారిలోని చిరుమాన్‌దొడ్డి బస్టాండు సమీపంలో వంతెన రక్షణ గోడ కూలిపోయింది. వాహనదారులు ఏమాత్రం అదుపు తప్పినా ప్రాణాలు పోయే అవకాశం ఉంది. భారీ వర్షాలతో మరింత ఆందోళనకరంగా ఉంది. అధికారులు మరమ్మతులు చేసి, రక్షణగోడను నిర్మించాలని వాహనదారులు కోరుతున్నారు.
- ఆస్పరి

కప్పట్రాళ్ల గ్రామానికి వెళ్లే రహదారి అధ్వానంగా ఉంది. రహదారి మధ్యలో కాదు, గుంతల మధ్యలోనే రహదారి ఉందా? అని అనుమానం వస్తుంది. వర్షం రావడంతో గుంతలలో నీరు నిలిచి వాహనదారులు అవస్థలు పడుతున్నారు. రాత్రివేళలో చోదకులు అదుపుతప్పి ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉంది.
- దేవనకొండ



విశ్రాంత ఏజీఎం సేవలు మరువలేనివి

• టీడీపీ కార్యనిర్వహక కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర

తుగ్గలి, ఆగస్టు 19 (ఆంధ్రజ్యోతి): కేడీసీసీబీ విశ్రాంత ఏజీఎం రామ్మోహన్ సేవలు మరువలేనివని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర అన్నారు. మంగళ వారం పత్తికొండలో రామ్మోహన్ మృతదేహానికి నివాళి అర్పించి, కుటుంబ సభ్యులకు పరామర్శించారు. ఏజీఎంగా రైతులకు సేవలు అందించారన్నారు. సొసైటీ అధ్యక్షుడు వైపీ ప్రభాకర్ రెడ్డి, అప్పా వేణుగోపాల్, ఉప్పర్లపల్లి, మారెళ్ల సొసైటీ సీఈవోలు గిడ్డయ్య, మనోహర్‌నాయుడు తదితరులు ఉన్నారు.

విశ్రాంత ఏజీఎంకు నివాళి

పత్తికొండ టౌన్, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): విశ్రాంత కేడీసీసీబీ ఏజీఎం రామ్మోహన్‌కు పలువురు నాయకులు నివాళి అర్పించారు. టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు సాంబశివారెడ్డి, ఎస్టీ సెల్ అధ్యక్షుడు సోమ్లానాయక్, శివరామ్‌చౌదరి, సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు రామచంద్రయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు రాజాసాహెబ్, కేడీసీసీ బ్యాంకు మాజీ వైస్ చైర్మన్ రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి



తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్నఎస్ఎఫ్ఐ నాయకులు

ఆదోని అగ్రికల్చర్, ఆగస్టు 19 (ఆంధ్రజ్యోతి): విద్యారంగ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు, పట్టణ కార్యదర్శి శశిధర్ డిమాండ్ చేశారు. మంగళవారం కార్యాలయం వద్ద ఆందోళనను చేసి, తహసీల్దార్ రమేష్‌కు వినతి పత్రం అందజేశారు. డిగ్రీ, ఇంజనీరింగ్, ఫార్మసి విద్యార్థులకు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పాదయాత్రలో లోకేశ్ ఇచ్చిన హామీని నెరవేర్చాలని కోరారు. ఈ నెల 25న కలెక్టరేట్‌ను ముట్టడిస్తామన్నారు. ఉమాకాంత్, శ్రీను, ఖాసీం, చరణ్, గర్జప్ప, అలీబాష, రిషి పాల్గొన్నారు.

గుంతలను పూడ్చాలి



ప్రధాన రహదారిపై నిరసన తెలుపుతున్న నాయకులు

దేవనకొండ, ఆగస్టు 19 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై గుంతలను పూడ్చాలని ఏఐటీయూసీ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం కర్నూలు-బళ్లారి రహదారిపై నిరసన తెలిపారు. గుంతల దారిలో వాహనాలను నడపడం నరకప్రాయంగా ఉందని ఆటోవర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ బడేసాబ్ తెలిపారు. అధికారులు స్పందించి తక్షణమే గుంతలను పూడ్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉస్మాన్, మాబు, రవికుమార్ తదితరులు ఉన్నారు.

రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

ఆదోని అగ్రికల్చర్, ఆగస్టు 19 (ఆంధ్రజ్యోతి): పెండింగ్ ఉన్న ఫీజు రీయంబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలని డీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు డణాపురం ఉదయ్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆర్ట్స్ కళాశాల రహదారిలో ఆందోళన చేశారు.



ఆందోళన చేస్తున్న నాయకులు

బకాయిలు చెల్లించకపోవడంతో కళాశాల యాజమాన్యులు విద్యార్థులపై ఒత్తిడి తెస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రప్రభుత్వం స్పందించాలని కోరారు. నరసింహులు, వినోద్, రవి, కిరణ్, రామానాయుడు, శశి, అభిరామ్ పాల్గొన్నారు.

ఆలయ ఆస్తులపై విచారణ చేయాలి



డీఎస్పీ కార్యాలయం వద్ద మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

ఆదోని టౌన్, ఆగస్టు 19 (ఆంధ్రజ్యోతి): పట్టంలోని హనుమాన్ నగర్ రాజరాజేశ్వరి ఆలయ ఆస్తులపై దర్యాప్తు చేయించాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం డీఎస్పీ హేమలతకు వినతి పత్రం ఇచ్చారు. పార్టీ నాయకులు నాగరాజ్ గౌడ్, వినీత గుప్తా, రసాలే గోవిందరావు మాట్లాడుతూ రెండు సంవత్సరాల నుంచి ఆస్తులను కబ్జా చేయడానికి కొందరు నాయకులు ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు.

ఏడి పింఛన్

• ఆదోని ఎంపీడీవో కార్యాలయాన్ని ముట్టడించిన దివ్యాంగులు
• అకారణంగా పింఛన్ నిలిపేశారని ఆవేదన



పింఛన్ పునరుద్ధరించాలని వేడుకుంటున్న దివ్యాంగులు

ఆదోని రూరల్, ఆగస్టు 19 (ఆంధ్రజ్యోతి): తమ పింఛన్లను అన్యాయంగా తొలగించాలని దివ్యాంగులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటివరకు నెల నెలా ఇచ్చి, అకస్మాత్తుగా తొలగించారని వాపోయారు. మంగళవారం మండలంలోని గ్రామాలకు చెందిన దివ్యాంగులు ఎంపీడీవో కార్యాలయాన్ని ముట్టడించారు. చంద్రబాబు సీఎం అయితే తమకు పింఛన్ పెరుగుతుందనుకుంటే ఏకంగా తొలగించారని దివ్యాంగులు నరసమ్మ, దుర్గ, లింగమ్మ, మౌనిక, జ్యోతి, ఆనంద్, నాగరాజు, గోపాల్ ఆరోపించారు. ప్రభుత్వ వైద్యులు తూతూ మంత్రంగా పరీక్షలు చేసి 40శాతం కంటే తక్కువ వైకల్యం నమోదు చేశారన్నారు. గతంలో ఈ డాక్టర్లే దివ్యాంగుల సర్టిఫికేట్లను మంజూరు చేశారని, కానీ నేడు అదే డాక్టర్లు తాము దివ్యాంగులు కాదన్నట్లు సర్టిఫికెట్లు ఇవ్వడమేమిటని మండిపడ్డారు. ఉన్నతాధి కారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి, పింఛన్లను పునరుద్ధరించాలని వేడుకున్నారు. అనంతరం ఎంపీడీవో జనార్ధన్‌కు వినతిపత్రం అందజేశారు.

కళ్లు కనిపించకున్నా తొలగించారు



నేను పుట్టకతోనే అందురాలిని, కళ్లు కనిపించవు. తోడుగా అమ్మ భూలక్ష్మి ఉంటుంది. ఈ ప్రభుత్వంలో పింఛన్ పెరిగిందని సంతోషించేలోపే 40శాతం కంటే తక్కువ వైకల్యం వైకల్యం ఉందని పింఛన్ తొలగించారు. అమ్మతో కలిసి అధికారుల వద్దకు వచ్చాను.
- మౌనిక, దివ్యాంగురాలు, మదిరె

అన్యాయంగా పింఛన్ తొలగించారు



నేను మరుగుజ్జును. 25 ఏళ్ల క్రితం పింఛన్ మంజూరైంది. నూతన పింఛన్ రూ.6వేలు వస్తుందని సంతోషించా. అంతలోనే పింఛన్ తొలగిస్తున్నట్లు అధికారులు నోటీసులు ఇచ్చారు. నేను ఏ పనీ చేసుకోలేను, వైద్యులు పింఛన్లకు అర్హులు కాదని ఎలా నిర్ణయిస్తారు. **- జ్యోతి, సాంబగల్లు.**

తిరిగి దరఖాస్తు చేసుకోవాలి

వెరిఫికేషన్‌లో పింఛన్లు కోల్పోయిన వారు ప్రభుత్వం రీ అప్పీల్‌కు అవకాశం ఇచ్చింది. దివ్యాంగులు తిరిగి దరఖాస్తు చేసుకుంటే, రీ వెరిఫికేషన్ ఇస్తాం. సంబంధిత సచివాలయాల్లో వెల్ఫేర్ అసిస్టెంట్లను కలిసి దరఖాస్తు చేసుకోవాలి. **- జనార్ధన్, ఎంపీడీవో, ఆదోని**

గ్రావెల్ వేయించాలి

ఆదోని టౌన్, ఆగస్టు 19 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని కొత్త బస్టాండ్ వద్ద వున్న దివాకర్ నగర్ ప్రాంత రోడ్లపై గ్రావెల్ వేయించాలని మండిగిరి టీడీపీ ఇన్‌చార్జి శ్రీనివాసాచారి కోరారు. మంగళవారం సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్‌కు వినతి పత్రం ఇచ్చారు. వర్షాలతో రోడ్లు దెబ్బతిని స్థానికులు ఇబ్బందులు పడుతున్నారన్నారు.



సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న శ్రీనివాస ఆచారి

నిబంధనలను అతిక్రమిస్తే లైసెన్స్ రద్దు : ఏడీఏ



స్టాకును తనిఖీ చేస్తున్న ఏడీఏ, ఏవో

పత్తికొండ, ఆగస్టు 19 (ఆంధ్రజ్యోతి): ఎరువుల డీలర్లు నిబంధనలను అతిక్రమిస్తే లైసెన్స్ రద్దుచేస్తామని ఏడీఏ మోహన్ విజయ్‌కుమార్ హెచ్చరించారు. మంగళ వారం పట్టణంలో ఏవో వెంకటరాముడుతో ఫర్టిలైజర్ దుకాణాలను తనిఖీచేశారు. స్టాక్ రికార్డులు, బిల్ రికార్డులు, గోదాం నిల్వలను పరిశీలించారు. రైతులకు అమ్మిన వెంటనే స్టాకులో నమోచేయాలని, ఎమ్మార్పీకే ఎరువులు, పురుగు మందులు విక్రయించాలని సూచించారు.



శిల్పా కాలనీకి వెళ్లే రహదారి దుస్థితి

ఆదోని అగ్రికల్చర్, ఆగస్టు 19 (ఆంధ్రజ్యోతి): పట్టణ శివారు ప్రాంతంలోని శిల్పా ఎస్టేట్ కాలనీ, శాంతి ఎస్టేట్, రాయచోటి సుబ్బయ్య కాలనీల రహదారులు వర్షం ప్రభావంతో బురదతో నిండాయి. నల్లరేగడి నేల కావడంతో అడుగేస్తే జారి కింద పడుతున్నామని సీసీ రహదారులు నిర్మించాలని, తాత్కాలికంగా గ్రావెల్ వేయాలని కాలనీవాసులు కోరుతున్నారు.

రెయిలింగ్‌కు మరమ్మతులు చేయాలి

ఆస్పరి, ఆగస్టు 19 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తంగరడోణ జడ్పీ పాఠశాలలో మెట్ల రెయిలింగ్‌కు వెంటనే మరమ్మతులు చేయాలని ఆదోని డిప్యూటీ ఈవో వెంకటరమణారెడ్డి ఆదేశించారు. సోమవారం రెయిలింగ్ పడిపోయిన విషయాన్ని తెలుసుకుని మంగళవారం పరిశీలించారు. సెలవు ఉండడంతో విద్యార్థులకు ప్రమాదం తప్పిందని మరమ్మతులు చేయించాలని ఎంఈవో తిరుమలరావు, హెచ్ఎం బాబురావును ఆదేశించారు. అనంతరం ఎంపీడీవో గీతావాణితో కలిసి పాఠశాలను తనిఖీ చేశారు .



మాట్లాడుతున్న డిప్యూటీ ఈవో

ఉద్యోగులు అందుబాటులో ఉండాలి

మద్దికెర ఆగస్టు 19 (ఆంధ్రజ్యోతి): సచివాలయాల్లో ఉద్యోగులు ప్రజలకు అందుబాటులో ఉండాలని ఇన్‌చార్జి డీఎల్‌పీవో రామచంద్రారెడ్డి సూచించారు. మంగళ వారం ఎడవలి గ్రామంలో పరిసరాలను పరిశీలించారు.



ఉద్యోగులతో మాట్లాడుతున్న డీఎల్‌పీవో

అనంతరం మద్దికెర గ్రామంలోని 3వ సచివాలయాన్ని తనిఖీ చేసి మావేశం నిర్వహించారు. సచివాలయ ఉద్యోగులు రోజూ ఉదయం 10 గంటల్లోపు విధులకు హాజరుకవాలని, సర్వేకు వెళితే.. లిమిట్ పుస్తకంలో సంతకం చేసి వెళ్లాలన్నారు. సచివాలయాలకు వచ్చిన ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించి పంపాలని, నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎడతెరపి లేని వర్షాలు కురుస్తుండటంతో పంచాయతీ కార్యదర్శులు పారిశుధ్య పనులపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ట్యాంకులను శుభ్రవం చేయించి, బ్లీచింగ్ పౌడర్ చల్లాలన్నారు. డిప్యూటీ ఎంపీడీవో విజయలక్ష్మి, పంచాయతీ కార్యదర్శులు శివకుమార్, పక్కీరప్ప తదితరులు ఉన్నారు.

సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలి



ఆర్డీవోకు వినతి పత్రం ఇస్తున్న కార్మిక సంఘం నాయకులు

పత్తికొండ టౌన్, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాధాకృష్ణ, కార్యవర్గ సభ్యుడు వెంకటేశ్వర్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం సీఐటీయూ ఆధ్వర్యంలో కార్యాలయం వద్ద ధర్నా చేసి, ఆర్డీవో భరత్ నాయక్‌కు వినతి పత్రం సమర్పించారు. అనంతరం మాట్లాడుతూ కార్మికుల సంక్షేమ నిధి ఏర్పాటు చేయాలన్నారు. పట్టణంలో రెండు సెంట్ల స్థలాన్ని కేటాయించాలని, పత్తికొండలో లేబర్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. రవిచంద్ర, భవన నిర్మాణ కార్మికులు దుర్గన్న, రాజు, నాయకులు సిద్దయ్య, రాముడు, నాగేంద్ర పాల్గొన్నారు.

గుంతల రోడ్డుపై నిరసన

ఆలూరు, ఆగస్టు 19 (ఆంధ్రజ్యోతి): కర్నూలు మార్గమంలోని పెద్దహోతూరు సమీపంలో రోడ్డుపై గుంతలను పూడ్చాలని సీపీఐ ఎంఎల్ లిబరేషన్ నాయకులు బోయ మునిస్వామి డిమాండ్ చేశారు. మంగళవారం రోడ్డుపై ఉన్న గుంతలలో నిరసన తెలిపారు. ఈ రోడ్డుపై ప్రయాణం చేయాలన్నా ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకోవాల్సిందేనన్నారు. రంజాన్, పూజారి ఉచ్చప్ప, వడ్డే నాగేష్, టైలర్ నారాయణ పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న నాయకులు

హెల్మెట్ ధరించండి

తుగ్గలి, ఆగస్టు 19 (ఆంధ్రజ్యోతి): ద్విచక్రవాహనదారులు హెల్మెట్ ధరిం చాలని, కార్లలో వెళ్లేవారు సీటు బెల్టు ధరించి ప్రాణాలు కాపాడుకోవాలని పత్తికొండ రూరల్ సీఐ పులిశేఖర్ సూచించారు. మంగళవారం జొన్నగిరి గ్రామ శివారులో అవగాహన కల్పించారు. రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని, అతి వేగం, మద్యం తాగి వాహనాలు నడపడం మంచిది కాదన్నారు. ఎస్ఐ మల్లికార్జున ఉన్నారు.

వ్యాపారులు మార్కెట్‌కు వెళ్లండి

మద్దికెర ఆగస్టు 19 (ఆంధ్రజ్యోతి): రోడ్డుపక్కన ఉండే వ్యాపారులు మార్కెట్‌కు వెళ్లాలని పంచాయతీ సలహాదారులు బండారు ఆంజనేయులు, కార్యదర్శి శివకుమార్ సూచించారు. మంగళవారం మెయిన్ బజారులో వ్యాపారులతో మాట్లాడారు. రోడ్డు పక్కన వ్యాపారం చేయకూడదనే రూ.22 లక్షలతో మార్కెట్ నిర్మించామన్నారు. రోడ్డుపై వ్యాపారాలు చేయడం వల్ల వాహనదారులు, ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయని, తినుబం డారాలకు దుమ్ము ధూళి చేరి ప్రజలు అనారోగ్యాలకు గురవుతారన్నారు. మార్కెట్‌లో వ్యాపారాలు చేసుకోవాలని, లేకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం నోటీసులు జారీ చేశారు.

విజయవంతం చేయాలి

దేవనకొండ, ఆగస్టు 19 (ఆంధ్రజ్యోతి): ఒంగోలులో ఈ నెల 20 నుండి 25 వరకు నిర్వహించనున్న సీపీఐ 28వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఆ పార్టీ నాయకుడు నర్సారావ్ కోరారు. మంగళ వారం దేవనకొండలో పోస్టర్లను ఆవిష్కరించారు. వీరాంజి, బాస్కర్, కేశన్న, తదితరులు పాల్గొన్నారు.

'సుఖీభవకు నేడు ఆఖరు'

మద్దికెర ఆగస్టు 19 (ఆంధ్రజ్యోతి): అన్నదాత సుఖీభవ అందని రైతులు దరఖాస్తు చేసుకునేందుకు బుధవారం ఆఖరు అని ఏవో రవి తెలిపారు. గురు వారం మాట్లాడుతూ ఈకేవైసీ లేక తిరస్కరణకు గురైన రైతులు రైతు సేవా కేంద్రాల్లో నమోదు చేసుకోవాలన్నారు. గత నెల 27వ తేదీ వరకు స్వీకరించిన పిర్యాదులను పరిశీలించిన అనంతరం అర్హులకు నగదు జమ అయిందన్నారు.

సారా స్థావరాలపై దాడులు

ఆదోని, ఆగస్టు 19 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని రణమండల కొండల్లో సారా స్థావరాలపై మంగళవారం దాడులు చేసినట్లు ఎక్సైజ్ సీఐ సైదుల్లా తెలిపారు. వివరాల మేరకు.. నవోదయం 2.0లో భాగంగా ఎక్సైజ్, ఆదోని సివిల్ పోలీసులు సంయుక్తంగా దాడులు చేసి 450 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేశారు. 15 లీటర్ల సారాను స్వాధీనం చేసుకుని, బోయగేరికి చెందిన బోయ మునిపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

ఫొటోగ్రాఫర్ల సంక్షేమానికి చొరవ చూపాలి



ఆలూరులో లూయిస్ డాగురేకి నివాళి అర్పిస్తున్న నాయకులు

ఆలూరు, ఆగస్టు 19 (ఆంధ్రజ్యోతి): ఫొటోగ్రాఫర్ల సంక్షేమానికి ప్రభుత్వం చొరవ చూపాల అసోసియేషన్ ఆలూరు మండలాధ్యక్షుడు బండారి వీరేష్ కోరారు. మంగళ వారం ఆర్అండ్‌బి అతిథి గృహంలో ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా కెమెరా కనుక్కున్న లూయిస్ డాగురే చిత్రపటానికి నివాళి అర్పించారు. సెల్‌ఫోన్ల ప్రభావంతో ఫొటోగ్రాఫర్ల పరిస్థితి దయనీయంగా మారిందన్నారు. ప్రభుత్వం ఇళ్ల స్థలాలు, బ్యాంకు రుణాలను అందించాలని కోరారు. హీరాలాల్, మూర్తి, హుసేన్, గోపల్, మచ్చ, ఉదయ్, అబ్దుల్ పాల్గొన్నారు.

కుటుంబానికి చేయూత

ఆదోని అగ్రికల్చర్: మృతిచెందిన కౌతాళం మండల ఫొటోగ్రాఫర్ చంటి కుటుంబానికి అసోసి యేషన్ నాయకులు మంగళవారం రూ.20 వేలు అందజేశారు. పురుషోత్తం, హుసేన్, చిన్న, అశోక్, రాము, జగదీష్ శ్రీనివాసులు, నాగరాజు పాల్గొన్నారు.

రుణాలను మాఫీ చేయాలి

ఆదోని రూరల్, ఆగస్టు 19 (ఆంధ్రజ్యోతి): రైతులు తీసుకున్న పంట రుణాలను మాఫీ చేయాలని రైతు సంఘం నాయకులు తిమ్మయ్య, అజయ్ బాబు, లక్ష్మిరెడ్డి, సుదర్శన్, కల్లుబావి రాజు డిమాండ్ చేశారు. మంగళ వారం పట్టణంలో ర్యాలీ నిర్వహిం చారు. అధిక వర్షాలతో పంటలు నాశనమయ్యాయని, ప్రభుత్వం ఆదుకోవాలన్నారు.

వాహనాల వేలం

ఆదోని రూరల్, ఆగస్టు 19 (ఆంధ్రజ్యోతి): స్వాధీనం చేసుకున్న 12 ద్విచక్ర వాహనాలకు పెద్దతుంబళం పోలీస్‌స్టేషన్‌లో వేలం వేశారు. ఎస్ఐ మహేష్ కుమార్ మాట్లాడుతూ రూ.1,70 లక్షలు వచ్చిందని, ప్రభుత్వ ఖాతాలో జమచేస్తామన్నారు.

పింఛన్లను పునరుద్ధరించాలి



డిప్యూటీ ఎంపీడీవోకు వినతి పత్రం ఇస్తున్న దివ్యాంగులు

మద్దికెర ఆగస్టు 19 (ఆంధ్రజ్యోతి): రీ వెరిఫికేషన్ పేరుతో తొలగించిన దివ్యాంగుల పింఛన్లను పునరుద్ధరించాలని దివ్యాంగుల సంఘం నాయకులు బి.వీరాంజనేయులు, ప్రసన్నరాణి కే.భాస్కర్ డిమాండ్ చేశారు. మంగళవారం బస్టాండు నుంచి ఎంపీడీవో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి, ధర్నా చేశారు. మండలంలో మొత్తం 73 మంది దివ్యాంగుల పింఛన్లను తొలగించినట్లుగా నోటీసులు ఇచ్చారన్నారు. తాము పించన్‌పైనే ఆధారపడ్డామని, మంజూరు చేయాలన్నారు. అనంతరం డిప్యూటీ ఎంపీడీవో విజయలక్ష్మికి వినతి పత్రం అందజేశారు. చంద్రశేఖర్, కిష్టప్ప, రామకృష్ణ, పీరా ఉన్నారు.

సస్యరక్షణతో పంటలను కాపాడుకోండి



బొంది మడుగులలో కంది సాగుపై అవగాహన కల్పిస్తున్న ఏవో సురేష్ యాదవ్

తుగ్గలి, ఆగస్టు 19 (ఆంధ్రజ్యోతి): అధిక వర్షాల నేపథ్యంలో పంటలు దెబ్బతినకుండా సస్యరక్షణ చర్యలతో కాపాడుకోవాలని ఏవో సురేష్ యాదవ్ సూచించారు. మంగళవారం బొంది మడుగులలో 'పొలం పిలుస్తుంది' నిర్వహించారు. పొలంలోని నీటిని తొలగించాలని ఎకరాకు లీటరు నీటిలో నానో యూరియా, లీటరు నానో డీఏపీని పిచికారీ చేయాలన్నారు. కంది పంటలో వర్షం నీటిని తొలగించాక 319 పొటాషియం వేసుకోవాలన్నారు. వ్యసాయాధికారుల సూచనల మేరకే మందులను వాడాలని సూచించారు. ఎంపీఈవోలు రంగన్న, నాగరాజు, గోపాల్, నాగమల్లేష్ ఉన్నారు

వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేస్తున్న బీజేపీ

ఎమ్మిగనూరు రూరల్, ఆగస్టు 19 (ఆంధ్రజ్యోతి): వ్యవసాయ రంగాన్ని బీజేపీ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పంపన్నగౌడ్ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక సోమప్ప సర్కిల్ ముందు రైతు సంఘం తాలుకా అధ్యక్షులు మాలిక్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. పంపన్నగౌడ్ మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం ట్రంప్‌తో చేసుకున్న ఒప్పందాలను రద్దు చేసుకోకపోతే రైతుల పరిస్థితి దారుణంగా మారుతుందన్నారు. కార్యక్రమంలో రాజీవ్, శ్రీరాములు, మద్దిలేటినాయుడు, తిమ్మగురుడు పాల్గొన్నారు.

రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

ఎమ్మిగనూరు రూరల్, ఆగస్టు 19(ఆంధ్రజ్యోతి): కార్మిక, కర్షక, ప్రజా సమస్యల పరిష్కారం కోసం 23 నుంచి 25వ తేదీ వరకు ఒంగోలులో జరిగే రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, సహాయ కార్యదర్శి రాజీవ్‌లు కోరారు. గురువారం స్థానిక లెనిన్‌భవన్ వద్ద వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం, కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి కార్మిక, కర్షక, నిరుద్యోగులకు తీరని అన్యాయం చేస్తున్నాయన్నారు. సమావేశంలో విజయేంద్ర, రాజు, మునిస్వామి, విష్ణు, ఉసేని పాల్గొన్నారు.

బీజేపీ నాయకుల పరామర్శ

ఎమ్మిగనూరు టౌన్, ఆగస్టు 19 (ఆంధ్రజ్యోతి) : పొలం వివాదంలో గాయపడిన రైతు హనుమంతును బీజేపీ జిల్లా కార్యదర్శి దయాసాగర్, గురురాజ్‌దేశాయ్ పరామర్శించారు. మంగళవారం వారు మాట్లాడుతూ ఇరువర్గాల మధ్య గొడవలో హనుమంతు తలకు గాయం కావడంతో ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. కార్యక్రమంలో బి ఎల్ నారాయణ, జట్టప్ప, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

వందశాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా పనిచేయాలి


విద్యార్థులతో మాట్లాడుతున్న సలీం

గోనెగండ్ల, ఆగస్టు 19(ఆంధ్రజ్యోతి): ఈ విద్యా సంవత్సరంలో జరిగే పదో తరగతి, ఇంటర్‌మీడియట్ పరీక్షలలో గోనెగండ్ల మోడల్ స్కూల్ విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించేందుకు ఉపాధ్యాయులు విద్యార్థులను తీర్చిదిద్దాలని అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ సలీం సూచించారు. మంగళవారం గోనెగండ్ల లోని మోడల్ స్కూల్‌ను ఆయన ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. విద్య, పారిశుధ్యం, మౌలికవసతులు, మధ్యాహ్నభోజనం, హాస్టల్ వసతులు, ఎలా ఉన్నాయని పరిశీలించారు. సమస్యలను విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ షహీన పర్వీన్, సిబ్బంది ఉన్నారు.

ఆధార్ కార్డును అప్‌డేట్ చేయించుకోవాలి

నందవరం, ఆగస్టు 19(ఆంధజ్యోతి): మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రజలు ఆధార్ కార్డును అప్‌డేట్ చేయించుకోవాలని అదనపు ఎంపీడీవో సందిప్ కోరారు. మంగళవారం ఆయన హాలహర్వి గ్రామంలో ఆధార్ కార్డు అప్‌డేట్ చేస్తున్న సచివాలయాన్ని పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ 19 నుంచి 23 తేదీ వరకు ఆయా గ్రామ సచివాలయాల్లో సరి చేసుకోవాలన్నారు.

దేశాయి చెరువుకు సాగునీరు విడుదల : చైర్మన్

నందవరం, ఆగస్టు 19(ఆంధ్రజ్యోతి): మండలంలోని హాలహర్వి దగ్గర ఉన్న దేశాయి చెరువుకు మంగళవారం ఎల్లెల్సీ డిస్ట్రిబ్యూటరీ చైర్మన్ గోవర్ధన్‌రెడ్డి సాగునీరును విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే ఎల్లెల్సీ అదికారులతో మాట్లాడి రైతుల కోసం ఎల్లెల్సీ ద్వారా వచ్చే కాలువ నీటిని చెరువుకు మళ్లించాలని ఆదేశించారన్నారు. ఈ చెరువు ద్వారా హాలహర్వి, దర్మాపురం, బాపురం, జగ్గాపురం గ్రామాల రైతులకు సాగునీరు అందుతుందన్నారు. ఈ చెరువు కింద దాదాపు 10,000 ఎకరాల ఆయాకట్టు ఉన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు గడంగం నరసింహులు, జగ్గాపురం దస్తగిరి, చిన్నదావీదు, రంగన్న, ఎసేపు, పాల్గొన్నారు.

దివ్యాంగుల పింఛన్ తొలగించొద్దు : ఎమ్మెల్యే

మంత్రాలయం, ఆగస్టు 19 (ఆంధ్రజ్యోతి): దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్ పునఃపరిశీలనలో పింఛన్లను తొలగించి ఇబ్బందులు లేకుండా చూడాలని ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ దివ్యాంగులను మానవతా దృక్పథంతో వందశాతం వికలాంగత్వం ఉన్నప్పటికీ విచారణ పేరుతో 40 శాతం కూడా లేదని నిర్ధారణ చేసి పింఛన్లను తొలగించడం సరైంది కాదని అన్నారు. దివ్యాంగుల పింఛన్‌ను వచ్చే నెల నుంచి రాకపోతే లబ్ధిదారులతో కలిసి ఉద్యమాలు చేపడుతామని హెచ్చరించారు.

పింఛన్లు తొలగించడం సరైంది కాదు

ఎమ్మిగనూరు టౌన్, ఆగస్టు 19 (ఆంధ్రజ్యోతి) : అర్హులైన దివ్యాంగుల పింఛన్లను రీ వెరిఫికేషన్ పేరుతో తొలగించడం సరికాదని దివ్యాంగులు అన్నారు. మంగళవారం వారు అధికారులను నిలదీశారు. డాక్టర్ మల్లికార్జున మాట్లాడుతూ పెన్షన్లు కోసం మళ్లీ అప్లై చేసుకునే అవకాశం ప్రభుత్వ కల్పించిందని, అప్లై చేసుకున్న తర్వాత ఒక తేదీని అధికారులు ప్రకటిస్తారని, అ తేదీన దివ్యాంగులు వచ్చి చెక్ చేయించుకోవాలన్నారు.

అధికారులకు వినతి...


అధికారులకు ఫిర్యాదు చేస్తున్న వైసీపీ నాయకుడు

నందవరం, ఆగస్టు 19 (ఆంధ్రజ్యోతి): అర్హులైన వారి పింఛన్లను తొలగించడం అన్యాయమని వైసీపీ రైతు విభాగ రాష్ట్ర అధికార ప్రతినిధి గడ్డం నారాయనరెడ్డి అన్నారు. మంగళవారం అర్హులైన పింఛన్‌దారులను అనర్హులుగా ప్రకటించిన విషయంపై బాధితులతో కలిసి నందవరంలోని ఎంపీడీవో పుల్లయ్య, తహసీల్దార్ శ్రీనివాసులు, ఎస్‌ఐ కేశవ దృష్టికి తీసుకెళ్లారు. గతంలో అధికారులు, వైద్యులు ఇచ్చిన సర్టిఫికేట్లపైనే ఇన్నాళ్లు పింఛన్లు తీసుకున్నారని, అయితే గతంలో తప్పుడు సర్టిఫికెట్లు ఇచ్చిన వైద్యులపై, అధికారులపై విచారణ జరిపి వారిపై చట్ట ప్రకారమైన చర్యలు తీసుకుని చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేక పోతే కోర్టును ఆశ్రయిస్తామని అన్నారు.

వదలని వాన

● 10 రోజుల నుంచి ఏకధాటిగా వర్షాలు ● ఆందోళనలో రైతులు ● పొలాల్లో నిలిచిన వర్షపు నీరు ● కూలిన మట్టి మిద్దెలు


ఎమ్మిగనూరు పట్టణ శివారులో పత్తి పొలంలో నిలిచిన వర్షపు నీరు

ఎమ్మిగనూరు, ఆగస్టు 19(ఆంధ్రజ్యోతి): పది రోజుల నుంచి ఏకధాటిగా వర్షం కురుస్తోంది. గతంలో ఎన్నడూ లేని విధంగా వర్షాలు కురుస్తుండడంతో పొలాలు చెవులను తలపిస్తున్నాయి. పొలాల్లో మోకాలోతు నీరు చేరడంతో పంటలన్నీ కుళ్లిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 15 రోజుల వరకు వర్షం కోసం ఎదురు చూసిన అన్నదాతలు ఎట్టకేలకు వర్షాలు రావడంతో సంతోషించారు. వారి సంతోషం ఒకటి రెండు రోజుల్లోనే ఆవిరైపోయింది. పత్తి, మిరప, జొన్న, సద్దతో పాటు ఇతర పంట పొలాల్లో వర్షం నీరు నిలిచింది. వర్షం ఇలాగే మరో రెండు రోజులు కొనసాగితే పత్తి పంట పూర్తిగా దెబ్బ తినే అవకాశం ఉంది. ఎమ్మిగనూరు, నందవరం మండలాల్లోని కలుగొట్ల, ఎర్రకోట, పార్లపల్లి, ముగతి, కనకవీడు, నందవరం, గుడికల్‌తో పాటు ఆయాగ్రామాల్లోని రైతులు సాగుచేసిన పంట పొలాల్లో వర్షం నీరు నిలిచింది. ముగతి గ్రామ పరిధిలో ఓ రైతు సాగుచేసిన పత్తి పైరు అధిక వర్షానికి నల్లబడి పోయింది. కాయలు మాత్రమే కనిపిస్తున్నాయి. జొన్న, సద్ద పైరులో సైతం వర్షం నీరు నిలిచింది.


నల్లబారిన పత్తి పంట


అధిక వర్షాలతో కుళ్లిపోతున్న పత్తి పంట


ఎమ్మిగనూరు మండలం వెంకటగిరి గ్రామలో కూలిన మట్టి మిద్దె

వర్షాలకు కూలిన మట్టి మిద్దెలు



ఎమ్మిగనూరు: కురుస్తున్న వర్షాలకు ఎమ్మిగనూరు మండలంలోని సోగనూరు, వెంకటగిరి, దేవిబెట్టగ్రామాల్లో మట్టి మిద్దెలు కూలిపోయాయి. కూలిన సమయంలో ఎవరు లేకపోవడంతో ప్రమాదం తప్పింది. సోగనూరు గ్రామంలో లక్ష్మి, జయమ్మ అనే మహిళల ఇళ్ల పైకప్పులు ఆదివారం రాత్రి కూలిపోయింది. అలాగే వెంకటగిరి గ్రామంలో గొల్ల తిమ్మప్ప, వడ్డె ఆంజనేయులు ఇళ్ల పైకప్పులు, గోడలు, దేవిబెట్ట గ్రామంలో ఓ రైతు మట్టి మిద్దె కూడా కూలిపోయింది. వర్షాలకు పడిపోయిన ఇళ్లను పరిశీలించి ఉన్నతాధికారులకు నివేదిక పంపి ప్రభుత్వం నుంచి తగిన సాయం అందేలా చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ శేషఫణి తెలిపారు.

చేనేతమగ్గాల గుంతల్లో చేరిన నీరు

● ఇబ్బందుల్లో చేనేతకార్మికులు

ఎమ్మిగనూరు,ఆగస్టు 19(ఆంధ్రజ్యోతి): ఎడతెరిపి లేని వర్షాలతో చేనేత మగ్గాల గుంతల్లోకి వర్షం నీరు చేరుతుండటంతో చేనేతలు ఇబ్బందులు పడుతున్నారు. పది రోజులుగా ఏకధాటిగా వర్షాలు కురుస్తుండటంతో మగ్గాల గుంతల్లో నీరు ఊరుతున్నాయి. దీంతో మగ్గాలు నేసే అవకాశం లేకుండా పోతోంది. చేనేతలు ఆందోళనకు గురవుతున్నారు. పట్టణంలోని ఎన్టీఆర్ కాలనీ, శివన్న నగర్ తో పాటు మగతి పేట ప్రాంతాల్లో చేనేతలు అత్యధికంగా నివసిస్తున్నారు. అత్యధిక వర్షాలు కురిసినప్పుడు, ఏకధాటిగా వర్షాలు కురిసినప్పుడల్లా చేనేత మగ్గాల గుంతల్లో నీరు చేరుతుంది. మగ్గానికి ఏర్పాటు చేసుకున్న ముడిసరుకు యారన్ తడిగా మారటంతో పోగు అతుక్కోవటంతో పాటు వివిధ రకాల ఇబ్బందులు తలెత్తుతున్నాయి. దీంతో రోజువారిగా వచ్చే కూలీ డబ్బులు నష్టపోవల్సిన దుస్థితి ఉంటుందని చేనేత కార్మికులు వాపోతున్నారు.

వర్షానికి మగ్గం నేయటం కష్టంగా ఉంటుంది



మా ప్రాంతంలో వర్షం వచ్చిందంటే మగ్గాల గుంతల్లోకి నీరు చేరుతుంది. దీంతో మగ్గం నేయటం కష్టంగా ఉంటుంది. మగ్గానికి ఏర్పాటు చేసుకున్న ముడి సరుకు తడిస్తే మరింత నష్టం కలిగే అవకాశం ఉంటుంది. వర్షం నిలిస్తేనే మగ్గం కదులుతుంది.
పార్వతి, చేనేత కార్మికురాలు, ఎమ్మిగనూరు

నీటిని ఎత్తి పోసుకుంటున్నాం..



వర్షం వచ్చినప్పుడల్లా మగ్గాల గుంతల్లోకి నీరు చేరుతాయి. నీటిని ఎత్తుపోసుకునేందుకు చాలా ఇబ్బంది పడుతున్నాం. నీటిని ఎత్తి పోసినట్లలా తిరిగి గుంతలో నీరు ఊరుతున్నాయి.
- మాదుగుండు పార్వతి, ఎమ్మిగనూరు

మగ్గాన్ని కప్పి పెట్టాం



వారం రోజులుగా వర్షాలు కురుస్తుండటంతో మగ్గాల గుంతల్లో నీరు చేరుతున్నాయి. జరిచీరలు నేసేందుకు అవకాశం ఉండదు. నీటి తడి తగిలితే దారం, చీర పాడైపోతోంది.
- సురేఖ, చేనేత కార్మికురాలు


మగ్గం గుంతలోకి చేరిన వాన నీరు

తుంగభద్రనదికి పోటెత్తిన వరద

కౌతాళం, ఆగస్టు 19(ఆంధ్రజ్యోతి): తుంగభద్ర డ్యాం నిండిపోవడంతో అధికారులు సోమవారం తుంగభద్ర నదికి దాదాపు లక్ష 15వేల క్యూసెక్కుల నీటిని వదిలారు. నదీతీరంలో ఉన్న వ్యవసాయ బోర్లు నీటిలో మునగడంతో వాటిని నది నుంచి ఒడ్డుకు తీసుకురావడంలో రైతులు అవస్థలు పడ్డారు. కుంబళనూరు-హల్వి మధ్య ఉన్న వంకకు వరద నీరు చేరడంతో ఇరువైపుల రాకపోకలు నిలిచి పోయాయి. నదీతీర గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ రజినీకాంత్ రెడ్డి తెలిపారు.


చెరువును తలపిస్తున్న పంట పొలం

కూలిన మిద్దెను పరిశీలించిన అధికారులు


రంగన్న ఇల్లును పరిశీలిస్తున్న తహసీల్దార్

నందవరం, ఆగస్టు 19(ఆంధ్రజ్యోతి): మండలంలోని కనకవీడు గ్రామంలో ఆదివారం రాత్రి కురిసిన వర్షానికి బోయ రంగన్నకు చెందిన మిద్దె కూలిపోయింది. మంగళవారం తహసీల్దారు శ్రీనివాసులు పరిశీలించారు. రంగన్నను ప్రభుత్వం అందుకుంటుందని, పక్క ఇల్లు మంజూరు చేస్తామని తహసీల్దార్ తెలిపారు. మండలంలో మిద్దెలు ఎక్కడైన పడిపోయి ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. భారీ వర్షాలు కురుస్తుండడంతో ప్రమాదాలు జరిగే పరిస్థితి ఉందని, మట్టిమిద్దెలో జీవనం సాగించే వారు జాగ్రత్తగా ఉండాలన్నారు.

వర్షం.. నష్టం..


మొలకెత్తిన వేరుశనగ

కోసిగిలో గత పది రోజులుగా కురుస్తున్న వర్షాలకు పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. కళ్ల ముందే ఉల్లిగడ్డలు కుళ్లిపోవడంతో రైతులు పొలంలోనే వదిలేశారు. కోసిగిలోని 3వ వార్డు చెందిన రైతు హుశేనీకు చెందిన ఉల్లి పంట పూర్తిగా కుళ్లిపోయింది. వేరుశనగ పంటకు భూమిలోనే మొలకెత్తాయి. కోసిగి నుంచి వేరుశనగ పంటను అమ్మడానికి ఆదోని మార్కెట్ యార్డుకు వెళ్లగా క్వింటం రూ.2,500 నుంచి రూ.3వేలు కొనుగోలు చేయడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్ట పరిహారం అందించాలని రైతులు కోరుతున్నారు.
- కోసిగి

పొలంలోనే కుళ్లిపోయిన ఉల్లిగడ్డలు



ధర్మాన్ని పాటించాలి

గోనెగండ్ల, ఆగస్టు 19 (ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరు ధర్మాన్ని పాటిస్తే ఆ ధర్మం ద్వారానే మనుషులకు సకల సౌఖ్యాలు లభిస్తాయని తిరుపతి తిరుమల దేవస్థానం హిందు ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి జిల్లా కార్య నిర్వాహకులు డాక్టర్ మల్లువెంకటరెడ్డి అన్నారు. మంగళవారం ఒంటెడుదిన్నె గ్రామంలో ఆంజనేయ స్వామి దేవాయలయంలో తిరుపతి తిరుమల దేవస్థానం హిందు ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో ధార్మిక కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ కేశవరెడ్డి, ఉపేంద్రరెడ్డి, రామమోహన్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, సంజీవరెడ్డి, ఈశ్వర్, నాగేశ్వరప్ప పాల్గొన్నారు.

ఎరువుల దుకాణంలో సబ్‌కలెక్టర్ తనిఖీలు


రికార్డులను పరిశీలిస్తున్న సబ్‌కలెక్టర్

ఎమ్మిగనూరు,ఆగస్టు 19 (ఆంధ్రజ్యోతి): ఎమ్మిగనూరు పట్టణంలో మంగళవారం ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ పంచముఖి ఫెర్టిలైజర్ దుకాణంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహిచారు. ఎమ్మిగనూరు ప్రాంతానికి చెందిన ఓ రైతు సదరు దుకాణంలో అనుమతులు లేని బయో మందులు, పురుగు మందులు విక్రయిస్తు రైతులను మోసం చేస్తున్నారని కలెక్టర్‌కు ఫిర్యాదు చేశాడు. దీంతో సబ్ కలెక్టర్, స్థానిక వ్యవసాయ అధికారులు మహ్మద్ ఖాద్రీ, శివశంకర్‌లతో కలిసి స్థానిక అంబేడ్కర్ సర్కిల్‌లో ఉన్న పంచముఖి ఫెర్టిలైజర్స్ దుకాణాన్ని తనిఖీ చేశారు. దుకాణంలో ఉన్న ఎరువులు, పురుగు, బయో మందుల నిల్వలకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. ప్రభుత్వ అనుమతి లేని బయో మందులు, పురుగు మందులను గుర్తించారు. రూ. 64వేలు విలువచేసే మందులను సీజ్ చేసి దుకాణ దారుడిపై 6ఏ కేసు నమోదు చేశారు. అలాగే మందులకు సరైన అనుమతి పత్రాలు చూపక పోవడంతో రూ. 13.72లక్షలు విలువచేసే పురుగు మందుల అమ్మకాలను నిలిపివేస్తు ఆదేశాలు జారీచేశారు. అనుమతి లేని మందులను సీజ్ చేయటంతో పాటు సరైన పత్రాలు లేని మందుల అమ్మకాలు నిలిపివేస్తు ఆదేశాలు జారీ చేశామని అధికారులు తెలిపారు.

వినాయక చవితికి పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

● పట్టణంలోని వివిధ ప్రాంతాలను పరిశీలించిన ఎమ్మెల్యే బీవీ


మాట్లాడుతున్న ఎమ్మెల్యే జయనాగేశ్వర్‌రెడ్డి

ఎమ్మిగనూరు,ఆగస్టు 19(ఆంధ్రజ్యోతి): వినాయక చవితి ఉత్సవాల్లో ప్రజలు ఇబ్బందులు పడకుండా తగిన ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి అధికారులకు సూచించారు. మంగళవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో గణేష్ ఉత్సవ కమిటీ, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో సమావేశమై వినాయక చవితి ఉత్సవాల ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఎమ్మెల్యే బీవీ మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవాల్లో అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎక్కడ ఎటువంటి చిన్న పొరపాటు కూడా జరగకుండా తగిన జాగ్రతలు తీసుకోవాన్నారు. వినాయక మండపాల దగ్గర పరిశుభ్రత, తాగునీరు, పోలీసు రక్షణ, విద్యుత్ లైట్ల ఏర్పాట్లు వంటివి చేయాలన్నారు. చవితి ఉత్సవాల సందర్భంగా పట్టణంలో ప్రజలు ఇబ్బందులు పడకుండా, ఎలాంటి ఘర్షణలు చోటు చేసుకోకుండా, శాంతియుత వాతావరణంలో మూడు రోజులు పర్వదినాన్ని ప్రజలు జరుపుకునే విదంగా చూడాలన్నారు. అనంతరం పట్టణంలోని పలు ప్రాంతాలను, వినాయక నిమజ్జనం చేసే ఎల్లెల్సీ కాలువను అధికారులతో కలిసి పరిశీలించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు నరసింహులు, వెంకటేశ్, వినాయక మండలి సభ్యులు శివకుమార్, తెలుగురాముడు, రామకృష్ణ, మరళీకృష్ణ, సత్యనారాయణరెడ్డి, గిరి, మున్సిపల్ కమీషనర్ గంగిరెడ్డి, సీఐలు మధుసూదన్, శ్రీనివాసులు, డీఈ నాగరాజు, ఫైర్ ఆఫీసర్ రామాంజనేయులు, ఆర్టీసీ డీఎం మద్దిలేటి, డీఈఈ నరేంద్ర ప్రసాద్, ఏఈ ప్రసన్నాంజనేయులు, ఎస్‌ఐ మధుసూదన్‌రెడ్డిలు పాల్గొన్నారు.

యూరియా కోసం రైతుల ఆందోళన


పెద్దకడబూరులో ఆందోళన చేస్తున్న రైతులు

పెద్దకడబూరు , ఆగస్టు 19(ఆంధ్రజ్యోతి): పెద్దకడుబూరులోని సచివాలయం-1 ముందు రైతులు ఆందోళనల చేపట్టారు. మంగళవారం రైతులంతా కలిసి సచివాలయంలోని వ్యవసాయ శాఖ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం యూరియాను అందజేస్తుందని చెబుతున్నా అధికారులు ఎక్కడ అందజేయడం లేదని ఆరోపించారు. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.


కౌతాళంలో టోకెన్ల కోసం రైతుల పాట్లు

కౌతాళం: కౌతాళంలో యూరియా కోసం రైతులు అవస్థలు పడుతున్నారు. మంగళవారం మండల ఏవో శేషాద్రి పాస్ పుస్తకానికి రెండు బస్తాల యూరియా ఇస్తామని చెప్పడంతో మండలంలోని రైతులు భారీగా తరలివచ్చారు. ముందుగా కౌతాళం రైతులకు ఆర్డీకేలో టోకన్లు రాస్తామని, వాటిని తీసుకుని సహకార సంఘంలో టోకెన్లు ఇస్తే టోకెనుకు రెండు బస్తాల యూరియా ఇచ్చేలా ఏర్పాట్లు చేపట్టడంతో టోకన్ల కోసం రైతులు కుస్తీ పడ్డారు. కొత్తవారు ఎవరైన చూస్తే ఇది సినిమా టికెట్ల కోసమా అన్నట్లుగా అక్కడ వాతావరణం కనిపించింది.

మంత్రాలయం ఎంఈవోపై చర్యలు తీసుకోరా?


గేదెలకు వినతి పత్రం ఇస్తున్న నాయకులు

మంత్రాలయం, ఆగస్టు 19(ఆంధ్రజ్యోతి): మంత్రాలయం ఎంఈవో-1 షైనుద్దీన్‌పై జిల్లా అధికారులు చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ఆర్‌యూఎస్ఎఫ్, ఆర్‌పీఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు రఘునాథ్, ఆఫ్రీది ప్రశ్నించారు. మంగళవారం వారు గేదెలకు వినతిపత్రం ఇచ్చి నిరసన తెలిపారు. వారు మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలకు ఒత్తాసు పలుకుతున్న ఎంఈఓను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. గత 12 రోజుల క్రితం ఆదోని డిప్యూటీ డీఈవో వెంకటరమణారెడ్డి విచారణ జరిపి జిల్లా అధికారులకు నివేదిక పంపినా ఇంతవరకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం ఏమిటని ప్రశ్నించారు. కార్యక్రమంలో వీరేష్, నవీన్, రాము, రఘు పాల్గొన్నారు.